ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office: Three Lines—72126

Regd. H. 309

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

క్రిస్మస్ కేక్‌లు
ఆర్డరుపంపితే ప్రత్యేక కేక్‌లు తయారవుతాయి!
వెంటనే మీ ఆర్డర్లు బుక్ చేయండి!
KARACHI BAKERY
మోజంజాహీ మార్కెట్ రోడ్, సికింద్రాబాద్ బ్యాంక్ ఎదుట
హైదరాబాద్, ఫోన్: 48502
(Khan & Sons)

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరా శాస్త్రి

నాణ్యతకు, దార్ఢ్యానికి
మన్నికకు గుర్తుంచుకోండి
గణేష్
రోలింగ్ షట్టర్స్
తయారు చేయువారు:
గణేష్ రోలింగ్ షట్టర్స్
అండ్ ఇంజనీరింగ్ వర్క్స్
1-8-1024 కవాడిగూడ, సికింద్రాబాద్-3 ఫోన్: 77767

113022

సంపుటి: 14 సంచిక 78 * సికింద్రాబాద్ 23—12—1973 ఆదివారం * 4 పేజీలు: 14 పైసలు

'చట్ట విరుద్ధంగా' సమ్మె చేస్తున్న లోకో సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు

లోక్‌సభలో రైల్వే మంత్రి మిశ్రా హెచ్చరిక: ప్రభుత్వ దృఢ వైఖరికి కాంగ్రెస్ సభ్యుల సమర్థన

న్యూఢిల్లీ, డిసెంబర్ 22 (పి.టి.ఐ)

"స్వేచ్ఛ స్వేచ్ఛ దృష్ట్యాను" విస్తృత జాతీయ ప్రయోజనాలదృష్ట్యాను వెంటనే డ్యూటీలో తిరిగి చేరవలసిందిగా సమ్మె చేస్తున్న లోకో పనివారిని రైల్వేల మంత్రి శ్రీ మిశ్రా నేడు కోరారు.

దేశంలోని కొన్ని మండలాలో లోకో పనివారు సాగిస్తున్న సమ్మెపై లోక్‌సభలో నేడు ప్రకటన చేస్తూ, ఈ సమ్మె న్యాయ విరుద్ధమనే విషయం స్పష్టంగా అర్థం చేసుకోవాలని శ్రీ మిశ్రా అన్నారు. "మ్యూటిరీ గ్రూప్‌జరొతున్న సిబ్బంది న్యాయ విరుద్ధమైన తమ చర్యవల్ల కలిగే పరిణామాలను ఎదుర్కోవలసి ఉంటుంది", చట్టరీత్యా క్రమ పరిణామాలు తప్పవు. అని ఆయన హెచ్చరిక చేశారు.

చట్ట ప్రకారం న్యాయవిరుద్ధమైన ఈ సమ్మె విషయంలో తగు శిక్షలు విధించడం జరుగుతుందని మంత్రి ప్రకటించగా సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

లోకో పనివారివిరుగు పని నిలిపివేసిన సమయంలో అత్యవసర సరఫరాల రవాణాను నిలబెట్టడానికై "దీక్ష తత్పరతతో రక్షించి పనిచేస్తున్న" రైల్వే సిబ్బందిని మంత్రి ప్రశంసించినప్పుడు కూడా సభ్యులు హర్షధ్వానాలు చేశారు, "ఈ సేవా తత్పరతను పరిగణన లభించగలదు"అని కూడా శ్రీ మిశ్రా ప్రకటించారు.

"రైల్వే సిబ్బందిలో ఒకవర్గం జారీ రాజ్యాంగ విరుద్ధమైన, సంఘ వ్యతిరేక కార్యకలాపాలను అణచివేయడంలో" సభ లోను, దేశంలోను అన్ని వర్గాలవారి మద్దతుకై శ్రీ మిశ్రా విజ్ఞప్తి చేశారు.

"లోకో సిబ్బంది సంఘం" రైల్వేలోని ఒక విభాగం పనివారి సంఘమనీ, అట్టి విభాగాలు భారత రైల్వేలలో 700 దాకా ఉన్నాయనీ. అట్టి గ్రూపులకు పరిగణన, సంప్రదింపులు జరిపే సౌకర్యాలు, హోదా కల్పించడం సాధ్యంకాదని ఆయన అన్నారు.

పేర్పేరుగా ఈ విరమైన గ్రూపుల వాదాలను పరిశీలించడానికి అంగీకరించడంవల్ల చిక్కు నిర్వహణలని, పేర్పేరు గ్రూపుల వేతనాలు, ప్రమోషనల పద్ధతి మధ్య పరస్పర సంబంధమున్నదనీ. ఆందోళనా మార్గాల ద్వారా ఒక గ్రూపు లాభంపొందితే మిగిలిన గ్రూపులకు దానితో వేతనాల విషయంలో గల సంబంధాలు అడుమారు లాగలవనీ, అంతేకాక బాధ్యతా రహితమైన ఆందోళనా పద్ధతులు లాభదాయకమని రుజువుపరచినట్టు లాగలవనీ ఆయన విపరించారు.

తాను ఇదివరకే ప్రకటించినట్టు, పరిగణన తల రండు రైల్వే సిబ్బంది సమా

(మిగతా 6వ పేజీలో)

నగరానికి పౌరసౌకర్యాల సలహా సంఘం

హైదరాబాద్, డిసెంబర్ 22 (పి.టి.ఐ)

హైదరాబాద్ నగర (పౌరసౌకర్యాల) సలహా సంఘాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

జంటనగరాల నుండి ఎన్నికైన పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు అందరూ ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు.

అత్యావశ్యకమైన పౌర సౌకర్యాల విషయంలో ప్రజల ఇబ్బందులను స్పెషల్ ఆఫీసర్, ఆయాశాఖల దృష్టికి తీసుకురావటం, ఆ ఇబ్బందుల తొలగింపునకు, సౌకర్యాల హెచ్చింపునకై సిఫార్సులు చేయడం. సలహాలివ్వడం, పౌరసౌకర్యాల విషయమై తదుపరిశీలనకు వచ్చే సమస్యలపై అభిప్రాయాలు తెలుపడం ఈ కమిటీ నిర్వహించవలసిన విధులని ప్రకటన పేర్కొంటున్నది.

ఈ సలహా సంఘం అవసరమైనప్పుడల్లాను, కనీసం మూడు నెలలకొక పర్యాయం వరుసన సమావేశమౌతుంది. హైదరాబాద్ నగర మున్సిపల్ కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ ఈ సంఘానికి కన్వీనరుగా వ్యవహరిస్తారు.

పెట్రోల్, డీసెల్ ఆయిల్ ధరలు తిరిగి పెరిగే సూచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 22 (పి.టి.ఐ)

పెట్రోలియం ఉత్పత్తుల ధరలు ఇంకా పెరిగే అవకాశం ఉన్నదని రసాయనాలు పెట్రోలియం వ్యవహారాల మంత్రి శ్రీ డి. కె. బారువా నేడు సూచించారు.

పార్లమెంట్ సభ్యుల సంఘ సమావేశంలో పనిచేస్తూ అతిత్వరలోనే ప్రపంచంలో చమురు ధరలు పెరిగే అవకాశం కానవస్తున్న దృష్ట్యా భారతదేశంలో కూడా పెట్రోలియం పదార్థాల ధరల పెరుగుదలను అనుమతించవలసి రావచ్చునని శ్రీ బారువా అన్నారు.

చమురు ఎగుమతి చేసే దేశాలు ఎప్పటికప్పుడు ధరలు ప్రకటిస్తున్నాయని, ధరలు స్థిరంగా లేవని ఆయన చెప్పారు.

చమురు చమురు ధరలు పెరగడమేకాక, చమురు రవాణా చార్జీలుకూడా పెరిగాయి. ఆరు నెలక్రితం బేరల్ 26 సెంట్లు ఉండే రవాణా చార్జీలు ఇప్పుడు 75 సెంట్లు దాకా పెరిగినదని మంత్రి చెప్పారు.

1971లో శాంతిలాల్ షా కమిటీ సిఫార్సు చేసిన సూత్రం ఆధారంగా చమురు ధరలను ప్రస్తుతం నిర్ణయిస్తున్నారు. హైదాయిల్ ధరలో పతి పదిసెంటుల పెరుగుదలకు నాలుగు శాతం వంతున ధరలు పెంచడానికి ప్రభుత్వం అనుమతిస్తున్నది. అయితే ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయినందువల్ల దీనిని లోటుగా పరిశీలించవలసి ఉన్నదని శ్రీ బారువా అన్నారు.

పెట్రోలియం ఉత్పత్తుల ధరల నిర్ణయంపై సిఫార్సులు చేయడానికై నిపుణుల కమిటిని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినదని, ఈ కమిటీ శాశ్వత ప్రాతిపదికపై పని చేస్తుందని, కమిటీ నియమం ఏర్పాట్లకు తుదిరూపం ఇస్తున్నారని మంత్రి పకటించారు.

పెట్రోలు, కిరసనాయిలుకు రేషనింగ్ పెట్టే అవకాశం లేనేలేదని శ్రీ బారువా అన్నారు. ప్రస్తుత పరిస్థితిలో పెట్రోల్ రేషనింగ్ బాధ్యత స్వీకరించడానికి రాష్ట్ర ప్రభుత్వాలు సుముఖంగా లేవని ఆయన చెప్పారు.

పెట్రోలు, కిరసనాయిలు ధరలను గత నెల లక్ష తేడీన పెంచారు.

పరిశ్రమలు మూతపడే ప్రమాదం

బొంబాయి, డిసెంబర్ 22 (పి.టి.ఐ)

చమురు కొరతవల్ల లఘుపరిశ్రమలలో సహా పెక్కు పెద్దపరిశ్రమలు మూతపడే ప్రమాదమున్నదని అఖిలభారత ఉత్పత్తి దార్ల సంఘం, కేంద్ర పెట్రోలియం, రసాయనాలశాఖ మంత్రి శ్రీ దేవకాంత్ బరువాకు పంపిన ఒక టెలిగ్రాంలో తెలిపారు.

పారిశ్రామిక ఉత్పత్తి దెబ్బతినకుండా అవసర చర్యలు గైకొనాలని టెలిగ్రాంలో కోరారు.

జపాన్‌లో అత్యవసర పరిస్థితి ప్రకటన

టోకియో, డిసెంబర్ 22 (క్యోడో-పి.టిఐ)

జపాన్‌లో పరిశ్రమలు మూతపడే పరిస్థితి ఏర్పడినది. అతితీవ్రమైన చమురు కొరత పరిస్థితిని ఎదుర్కోవడానికై జపాన్ నేడు అత్యవసర పరిస్థితిని పకటించినది.

జపాన్ మంత్రివర్గం నేడు అత్యవసరంగా సమావేశమై యీ నిర్ణయం ప్రకటించినది.

చమురు దిగుమతి సగానికిపైగా తగ్గిపోవడంతో జపాన్ ఆర్థిక వ్యవస్థకు ప్రమాద పరిస్థితి ఏర్పడిన దృష్ట్యా ప్రభుత్వం యీ నిర్ణయం గైకొన్నదని అధికార ప్రకటనలో పేర్కొన్నారు.

'గుప్తధనాన్ని వెలికితీయడానికి కృషి'

ఆదాయంపన్ను ప్రాక్టీషనర్లకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సూచన

హైదరాబాద్, డిసెంబర్ 22 (పి.టి.ఐ)

గుప్తధనం, బ్లాక్‌మార్కెట్‌ల సమాదారం నుండి దేశాన్ని రక్షించాలంటే ఆదాయపన్ను ప్రాక్టీషనర్లు గుప్తధనాన్ని వెలికితీయడంలో వెనుకబడరాదనిరాష్ట్రహైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ గోపాలంపేట ఎత్తేటే నేడు ఉద్బోధించారు బ్లాక్‌మార్కెట్‌లను అరికట్టాలని కూడా ఆయన కోరారు.

ఆదాయం పన్ను ప్రాక్టీషనర్ల అఖిలభారత సదస్సుకు ప్రారంభోత్సవం చేస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

ఆదాయంపన్ను ప్రాక్టీషనర్లకు న్యాయశాస్త్ర విద్య అవసరమని శ్రీ ఎన్ పేటే నొక్కి చెప్పారు.

పశ్చిమాసియా శాంతి చర్చల ప్రథమ ఘట్టం సమాప్తి

జనీవా, డిసెంబర్ 22 (రాయిటర్)

పశ్చిమాసియా శాంతి మహాసభ ప్రథమ ఘట్టం నేడు పరిసమాప్తమైనది. సూయజ్ కాలువ రంగంలో పరస్పరాభిముఖంగా మోహరించి ఉన్న అరబ్, ఇజ్రాయిల్ బలాల ఉపసంహరణ సాధించే నిమిత్తం ప్రత్యేక బృందం ఏర్పాటుకు అంగీకారం కుదిరిన దని అధికార పకటన పేర్కొంటున్నది.

ఈ మహాసభలో ఈజిప్టు, ఇజ్రాయిల్, జోర్డాన్, రష్యా, అమెరికా విదేశాంగ మంత్రులు పాల్గొన్నారు. నేటి సమావేశం 15 సమిషాలసేపు మాత్రమే జరిగింది. తదితర సమస్యలను పరిశీలించే నిమిత్తం భవిష్యత్తులో ఇతర బృందాలను ఏర్పాటు చేయాలనికూడా అంగీకారం కుదిరినది.

లోక్‌సభ సమావేశాలు వాయిదా

న్యూఢిల్లీ, డిసెంబర్ 22 (పి.టి.ఐ)

లోక్‌సభసమావేశాలను నేటిసాయంత్రం నిరవధికంగా వాయిదా వేశారు.

జనవరి నుండి రైలు చార్జీలు స్వల్పంగా పెరుగుదల

హైదరాబాద్, డిసెంబర్ 22

రైలు ప్రమాదాలలో మంజీరిన సందర్భాలలో లేక గాయపడిన సందర్భాలలో చెల్లించే పరిహారం గరిష్ఠపరిమితిని 20 వేల రూపాయల నుండి 50 వేల రూపాయలకు హెచ్చించిన దృష్ట్యా, 1974 జనవరి ఒకటవ తేదీ నుండి రైలు చార్జీలను స్వల్పంగా పెంచుతున్నట్టు దక్షిణ మధ్య రైల్వే నేడు పత్రికా ప్రకటనలో తెలిపినది. మూడవ తరగతి టికెట్‌పై ఐదు పైసలు, రెండవ తరగతి టికెట్‌పై పదిపైసలు, మొదటి తరగతి టికెట్‌పై 50 పైసలు, ఎయిర్‌కండిషన్ మొదటి తరగతి టికెట్‌పై ఒక రూపాయి వంతున లెవీ విధిస్తారు.

సబర్బన్ సర్వీసులలో నెలవారి సీజన్ టికెట్‌పై మూడవ తరగతి, రెండవ తరగతికి 25 పైసలు, మొదటి తరగతికి ఒక రూపాయి 50 పైసలు లెవీ విధిస్తారు. మూడు నెలల సీజన్ టికెట్ దరపై పైన పేర్కొన్న అదనపు మొత్తానికి మూడు రెట్లు లెవీ విధిస్తారు.

మూడవ తరగతి కనీస చార్జీకి సమానంగా ఉండే విధంగా ప్లాట్‌ఫారమ్ టికెట్ ధర ఏభై పైసలకు పెరుగుతుంది.

ప్రశాంతంగా బెంగుళూరు బంద్

బెంగుళూరు, డిసెంబర్ 22 (పి.టి.ఐ)

బెదురుబెదురుగా రాళ్ళు రువ్విన సంఘటనలు వినా శాంతియుతంగా సాగిన బెంగుళూరు బంద్‌పట్ల నేడు ప్రజాజీవనం స్తంభించిపోయింది.

హెచ్.ఎం.టి. తదితర ప్రభుత్వరంగం పారిశ్రామిక సంస్థలన్నిటిని నేడు మూసివేశారు. విద్యాసంస్థలు, దుకాణాలు, బాణిజ్యసంస్థలు, సినిమా థియేటర్లను మూసివేశారు. నగరంలో 7 వేలరుపైగా ఉన్న ఆటోరిక్షాలలో చాలా భాగం రోడ్లపై తిరగకుండా ఉండటం కార్పొరేషన్ నడిపిస్తున్న బస్సులను రాళ్ళు రువ్విన సంఘటనల దృష్ట్యా వెంటనే ఉపసంహరించారు.

రాళ్ళు రువ్విన సంఘటనలలో నాలుగు బస్సులకు, ఐదు లారీలకు నష్టం వాటిల్లింది. ఐదుగురు వ్యక్తులకు గాయాలు తగిలాయి.

మహారాష్ట్రలో ఉడిపి హోటళ్ళపై, కన్నడం మాట్లాడే వారిపై దాడులు జరిగినందుకు నిరసన సూచకంగా కన్నడ చలనశీలత సంస్థ పిలుపుపై ఒకరోజు బంద్ జరిగింది.

ఆ సంస్థ నాయకుడు శ్రీ వి నాగరాజ్, సుప్రసిద్ధ నవలాకారుడు శ్రీ నడిగెరె కృష్ణారావు, మునిసిపల్ కార్పొరేషన్ సభ్యుడు శ్రీ నారాయణకుమార్‌తోసహా 75 మందిని అరెస్టు చేసినట్టు పోలీసు లు తెలిపారు.

పి.సి.సి. అధ్యక్ష పదవికి మూర్తిరాజు నియామకం నిరోధానికి యత్నాలు

(ఆంధ్రభూమి పత్రిక ప్రతినిధి)
న్యూఢిల్లీ, డిసెంబరు 22

శ్రీ మూర్తిరాజుకు వ్యతిరేకంగా, హర్షమిందు సభ్యుడు శ్రీ కె. సూర్యనారాయణ కాంగ్రెస్ అధ్యక్షునికి రేపు ఒక వినతి పత్రం సమర్పించనున్నారు.

శ్రీ మూర్తిరాజుపై పెక్కు ఆరోపణలున్నాయనీ, అవి నిజంకాదని రుజువయ్యే వరకు ఆయనను ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడుగా నామినేట్ చేయకూడదనే శ్రీ సూర్యనారాయణ వాదిస్తున్నారు.

పి.సి.సి. అధ్యక్షుడుగా శ్రీ మూర్తిరాజును నియమించాలని ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు సిఫార్సు చేసినట్టు తెలుస్తున్నది. శ్రీ మూర్తిరాజుపై ఏ విధమైన ఆరోపణలులేవని ముఖ్యమంత్రి కాంగ్రెస్ అధిష్ఠాన వర్గానికి చెప్పారని తెలుస్తున్నది. అందుచేత శ్రీ సూర్యనారాయణ ఈ అభ్యంతరం లేవదీసినట్టు భావించవలసి వస్తున్నది.

భారత్ సేవక్ సమాజ్ నిధులు వృథావ్యయం

కపూర్ కమిషన్ నివేదిక ధ్రువీకరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 22 (పి.టి.ఐ)

మొదటి పంచవర్ష ప్రణాళిక ప్రారంభంలో స్థాపించిన భారత్ సేవక్ సమాజ్ వ్యవహారాల పట్ల దర్యాప్తు జరిపిన కమిషన్ తమ నివేదికలో ఈ సంస్థకు గాంధుగా ఇచ్చిన భారీమొత్తాలు వృథా అయినాయని సంస్థ ఏర్పాటు ఉద్దేశాలేవి నెరవేరినట్టు రుజువు కాలేదని తెలియజేసింది.

కమిషన్ 13 వేల పేజీల నివేదిక సమర్పించింది. నాలుగున్నర సంవత్సరాల సుదీర్ఘకాలందాకా సాగిన దర్యాప్తు అనంతరం కమిషన్ ఈ నివేదికను రూపొందించింది. భారత్ సేవక్ సమాజ్ ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేసినట్టు పేర్కొంటూ పార్లమెంట్‌పబ్లిక్‌అకౌంట్స్ కమిటీ ఎత్తిచూపిన అనేక అంశాలను కపూర్ కమిషన్ ధృవపరచింది.

కొన్ని సందర్భాలలో స్వంత డబ్బుకూ సమాజ్ నిధులకూ తేడా కూడా పాటించలేదని, సమాజ్ డబ్బును పెళ్ళిళ్ళుపర్తుల, వ్యాపారాలకు కూడా వినియోగించారని కమిషన్ తన నివేదికలో పేర్కొన్నది.

భారత్ సేవక్ సమాజ్‌కు ప్రభుత్వం మూడు కోట్ల రూపాయలు గ్రాంట్లుగా మంజూరు చేసినప్పటికీ ఈ నిధులపై అజమాయిషీకి మంత్రిత్వశాఖలకు ఎట్టి యం అంగీకారం లేదు.

ప్రణాళిక పథకం ప్రచారం కోసం కేటాయించిన 26.18లక్షలు కేవలం జూడిదలో పోసిన పన్నీరువలే నిరుపయోగమైపోయిందని ఆ డబ్బును వ్యయం చేయడానికి ఒక పద్ధతి ఏదీలేదనీ, సమాజ్ నియమించిన ప్రచారకులు చాలా మంది ప్రజా

క్రూడ్ ఆయిల్ ధర పై ఇరాన్‌తో చర్చలు

మదాస్, డిసెంబర్ 22 (పి.టి.ఐ)

ఇరాన్ నుండి కొనుగోలుచేసే క్రూడ్ ఆయిల్ ధరపై చర్చలు జరిపే నిమిత్తం త్వరలోనే మన ప్రభుత్వం ఒక పతినిధి వర్గాన్ని పంపనున్నట్టు ఇక్కడ ప్రభుత్వ రంగంలోని నూనె పరిశ్రమ కార్మికసంస్థ వారిక సమావేశంలో నిన్న ఇక్కడ ప్రసంగిస్తూ చైర్మన్ శ్రీరామబ్రహ్మం చెప్పారు.

షాతో ఇటీవలి ఒప్పందాలకు ప్రధాని సమర్థన

న్యూఢిల్లీ, డిసెంబర్ 22 (పి.టి.ఐ)

రష్యాతో ఇటీవల కుదుర్చుకున్న ఒప్పందాలను ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ గట్టిగా సమర్థించుకున్నారు. ఈ ఒప్పందాలవల్ల ప్రభుత్వ విధానంలో ఎట్టి మార్పు ఉండబోదని కూడా ఆమె స్పష్టం చేశారు.

నిన్న ఇక్కడ ఏర్పాటుయిన కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో మాటాడుతూ అంతర్జాతీయ వ్యవహారాలలో ప్రభుత్వం తన ప్రాధాన్యతను మార్చుకోవలసిన పని లేదని ఆమె అన్నారు.

మన దేశానికి ఇంతకు ముందు నుండి కూడా ఇంకా నష్టాన్ని గౌరవం ఏ మాత్రం వన్నె తరగకుండా ఇప్పుడు కూడా ఉన్నదని అయితే దేశంలోని కొన్నిశక్తులు పతి చిన్న విషయాన్ని కూడా పెద్దగా చిత్రిస్తున్నాయని ప్రధాని ఆరోపించారు. పతి దేశంలోనూ స్నేహంగా ఉండాలన్నది మాత్రమే దేశ అభిమతమని అయితే అవతలి పక్షం కూడా సుముఖంగా ఉండేటప్పుడు మాత్రమే సాధ్యపడదని ఆమె అన్నారు.

ఉత్తర పదేశ్ ఎన్నికలలో తనపార్టీ ఏకాయం సాధించగలదన్న ఆశాభావాన్ని ఆమె వ్యక్తం చేసారు. అక్కడ పకడా మాల ప్రభావం కేంద్ర ప్రభుత్వంపై ఎంత మాత్రం ఉండబోదని శ్రీమతి ఇందిర వివరం చేసారు.

ఎయిర్‌లైన్స్ మేనేజ్‌మెంట్ వైఖరికి మంత్రి సమర్థన

న్యూఢిల్లీ, డిసెంబర్ 22 (పి.టి.ఐ)

పనిలో చెరదలకుతున్న ఉద్యోగులకు లాభాలు తొంగిలాలన్న ఇండియన్ ఎయిర్‌లైన్స్ యాజమాన్యం నిర్ణయాన్ని కమ్యూనికేషనుమంత్రి శ్రీ రాజ్‌బహదుర్ లోక్‌సభలో సమర్థించారు. ఇండియన్ ఎయిర్‌లైన్స్ లాకౌట్‌పై వేరు పక్ష సభ్యులు చర్చించారు.

ప్రతిపక్ష సభ్యులు ఈ విషయంపైతమ ఆగ్రహం ప్రకటించారు. అయితే రుజువైతే పని పద్ధతుల నిర్మూలన విషయాన్ని మినహాయిస్తే మిగతా ఏ విషయంపై పైనా వరతులు లేకుండా చర్చలు జరపడానికి మేనేజ్‌మెంటు సిద్ధంగా ఉన్నదని ఆయన హామీ ఇచ్చారు.

గంటసేపు జరిగిన చర్చలో ప్రతిపక్ష సభ్యులు అధికారపార్టీ సభ్యులతో గట్టిగా తర్కించారు.

ఎయిర్‌లైన్స్, రైల్వే సిబ్బంది సమస్యల విషయంలో ప్రభుత్వంఅనుసరిస్తున్న కఠిన వైఖరిపట్ల ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ వి.కె. కృష్ణమేనన్ విచారం వెలిబుచ్చారు.

ఎయిర్‌లైన్స్ సిబ్బందికి చాలా హెచ్చు కేతనాలిస్తున్నారన్న వాదంతో పకలలో జారిపట్ల కొంత వ్యతిరేక అభిప్రాయాన్ని కలిగించారని ఆయన అన్నారు.

"అయితే సమ్మెను విచ్ఛిన్నం చేయడం మంచిపనికాదు." అని ఆయన అన్నారు

ఉమ్మడి సంప్రతింపులద్వారా సమస్యల పరిష్కారానికి రాజ్యాంగంలో అచ్చిన రక్షణను, ప్రభుత్వం సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి యత్నించడం ద్వారా ఉల్లంఘిస్తున్నదని ఆయన అన్నారు.

"హైదరాబాద్ సమ్మెన్ని రైల్వేలలోకి తెచ్చి అధికారాన్ని రైల్వేమంత్రికి ఎవరిచ్చారు?" అని ఆయన ప్రశ్నించారు.

పవంబరులో ఉద్యోగులు చేసిన పనికి

(మిగతా 2వ పేజీలో)

నగరంలో మరి ముగ్గురు విద్యార్థుల అరెస్టు

(ఆంధ్రభూమి పతినిధి)
హైదరాబాద్, డిసెంబర్ 22

ఇదివరకు ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన శత్రిపోటు సంఘటనల సందర్భంలో మరి ముగ్గురు విద్యార్థులను అరెస్టు చేయడంతో అరెస్టుల సంఖ్య అరుకు పెరిగింది.

వేరు అరెస్టయిన విద్యార్థులు తహసీన్ అలీ, సురేందర్‌రెడ్డి, మధుసూదన్ రెడ్డి ముగ్గురూ ఇంజనీరింగ్ కాలేజీకి చెందినవారు. మిగిలిన నిందితులను అరెస్టు చేయడానికి యత్నిస్తున్నామని, యూనివర్సిటీ ప్రాంతంలో గట్టి కట్టుదిట్టాలు చేశామని పోలీసు అధికారులు తెలిపారు.

CLASSES STARTING FROM DEC. 26, '73
ADMISSION-ON-FOR-FEW-SEATS-FOR
GOVT. OF INDIA & A.P STATE—
RECOGNISED-DIPLOMAS & DEGREES.
Employed & Unemployed Boys & Girls, Personal & by Post
ADMISSIONS ARE GOING ON FOR LIMITED SEATS FOR THE FOLLOWING COURSES:—
1. GRADUATESHIP (B.E.):— A.M.I.E. (India) Studentship Sec 'A & Sec 'B'. Civil. Mechanical Electrical, Mining, Metallurgical, Electronics, Communication & Chemical Engineering.
2. GRADUATESHIP (B.E.):— ELECTRONICS & TELE-COMMUNICATION (A.M.I.E.T.E.) Studentship Sec. 'A' & Sec. 'B' (The students of this College can appear in Sec. 'A' and College is having its own up-to-date Laboratory for practicals with all modern equipments)
3. GRADUATESHIP (B.E.):— AERONAUTICAL ENGINEERING (India) Part I, II & III
4. GRADUATESHIP (B.E.):— ELECTRONICS & RADIO ENGINEERING (U.K.) I.E.R.E
5. GRADUATESHIP (B.E.)— CHEMICAL ENGINEERING (A.M.I.I. CHEM E.) Studentship Sec. 'A' & Sec. 'B'.
6. GRADUATESHIP (B.E.)— METAL ENGINEERING Part I & II.
All above courses are Recognised by the Govt. of India. A.P & U.P.S.C as equivalent to Indian University Engineering Degrees B.E or B.Tech.
7. GRADUATESHIP:— AUTOMOBILE (A.M.I.A.E.) India Studentship Sec 'A' & 'B'
8. AMIMI (India):—Diploma Standard in Automobile Engineering Part 'A' 'B' & 'C'
(For courses 7 & 8. this College in the whole of Andhra Pradesh is the only approved examination centre and is having its own Laboratory for practicals. The College of Engineers offers you an unique opportunity with ample facilities for practical training on Petrol/Diesel Vehicles. Elaborate facilities for Practicals include modern Machine Tools such as Lathes. Drilling Machines and Painting, Fabrication, Arc Gas Welding facilities).
9. A.P. STATE BOARD OF TECHNICAL EDUCATION DIPLOMAS:— LCE, LME, LEE & LCRE (Civil, Mech Elect. & Communication & Radio Diplomas.)
10. GOVT. OF INDIA EXAMINATIONS:— RADIO OFFICERS COURSE
11. CITY & GUILDS (LONDON):—Electrical (Equ. to LEE) RADIO & T.V.
12. GOVT. OF A.P. DIPLOMAS:— Civil, Electrical & Mechanical
13. DIPLOMA IN AIR-CONDITIONING. 14. DIPLOMA IN REFRIGERATION.
15. DRAUGHTSMANSHIP:— Civil & Mechanical
16. GOVT OF A.P.:— AGRICULTURAL ENGINEERING.
ADMISSION QUALIFICATIONS:—
Matric or SSC or PUC or B.Sc. or Diploma holders with any subjects.
NON-MATRIC OR FAILED SSC:— failed SSC or 8th Class passed students can join in Radio Officer's Course, AMIMI (India). Diploma in Air-Conditioning Refrigeration & Draughtsmanship Civil & Mechanical.
FACILITIES AVAILABLE:—
1. Workshop Training under qualified Engineering according to By-laws.
2. Studentship will be arranged in all cases if desired.
3. Rotational Shift candidates can join according to their shifts.
4. Full Technical Library & Laboratory.
5. Hostel for outsiders
6. Scholarships to Scheduled Caste and Girl Students.
7. Postal students are given facilities to attend our Workshop during vacations.
8. Ample opportunities given for Sports.
SEATS LIMITED IN EVERY COURSE
Office Hours: 8-00 a.m. to 2-00 p.m. & 4-00 p.m to 8-00 p.m Sunday 9-00 a.m to 1-00 p.m
STUDENTS FROM ALL OVER INDIA & ABROAD ARE ON ROLLS
Detailed Prospectus with Admission Form Rs 4-00 Cash or Rs. 5-00 by M.O
ONE OF THE OLDEST & BIGGEST COLLEGE IN INDIA WITH MAXIMUM RESULT TO ITS CREDIT
NOTE: We regret to announce that in other courses the seats are filled up and no further admissions are entertained Only few seats are left in the above mentioned courses. Students are advised to contact immediately.
Those students who have been already admitted are advised to collect their identification, cards as without these cards they will not be allowed to attend the classes.
THE COLLEGE OF ENGINEERS
RECOGNISED & AFFILIATED TO
The Institution of Automobile Engineers (India), The Institute of Motor Industry (India).
CHIKKADPALLI, HYDERABAD-500020 (A.P.)
WIPEN CHANDER
AMICE (USA) MIMI MIBM (I), CGIA (UK), MIAE (India), Officer-in-charge

పంచాంగం

ఆదివారం, డిసెంబరు 23

స్వస్తిశ్రీ దాంధ్రమాన ప్రమాది నామ సంవత్సర మార్గశిర కృష్ణ, చతుర్దశి సాయం:క్రమ గం. 6-01 నిల వరకు. తదుపరి అమావాస్య. జ్యేష్ఠ రాత్రి గం. 2-01 నిల వరకు తర్వాత మూల. వర్జ్యం సూర్యోదయాత్పూర్వం గం. 5-24 నిల నుండి ఉదయం గం॥ 7-12 నిల వరకు.

దిన మంతయూ సర్వసాధారణముగా అశుభము.

ఉదయము ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ స్పెక్యులేషన్‌కూ గృహ వసతియందు మార్పులకూ కీడారంగ సంబంధ వివయమూలకూ శుభము కాదు.

మధ్యాహ్నసాయంసమయములు వ్యాపారపుఒప్పందములకూ గృహములు భూములు కొనుగోలు చేయుటకూ బహిరంగ సభలకూ శుభము కాదు.

వ్యాపారరంగం:- వెండి, బంగారములు స్థిరము, పేర్ల ధర తగ్గును. నూనెలు, నూనెగింజలు, పత్తి, జనపనార, యథాతథముగా నుండును.

ఆంధ్ర భూమి

ఆదివారం. 23 డిసెంబర్, 1978

సమ్మెల రాగమాలిక

పత్రికల ద్వారా తెలిసినంత వరకూ మొన్నటి "కేరళబంద్" ఒక మోస్తరుగా జయప్రదమైనదట:- దాని ప్రభావం సాంఘిక జీవనం మీద పడలేదని తెలుస్తున్నది:- సమ్మె ప్రియులు, లేదా సమ్మె మతావలంబకులు తమ వంటి విధ్యుక్త ధర్మాలను శక్తివంచన లేకండా పాటించారు:- బస్సులమీద రాళ్ళు రువ్వారు:- పైర్ల గాలి తీసేశారు. జనాన్ని అదరించారు, బెదరించారు - సమ్మె ప్రియుల ప్రయత్న లోపంలేదు:- అయినప్పటికి సమ్మె శాంతియుతంగా జరిగిందంటే నిరాశ కలిగిస్తున్నది:- అంత చప్పగా సమ్మె జరగడం శోచనీయం:- సమ్మెల,బందుల సంక్షేమాన్నీ అభ్యుదయాన్నీ నిండారాకోరే బుధజన విధేయులందరికీ కేరళప్రజలు నిరాశ కలిగించారు:- ప్రతిపక్షాలవారిని ప్రజలు ఎందుకంతగా చిన్నచూపు చూశారో అర్థంకాదు:- ప్రతిపక్షాలు కేవలం జనశ్రేయస్సుకోసం "కేరళ బంద్" పిలుపునిస్తే వారినిదగాచేయడం కేరళప్రజలకు తగదు:-బియ్యం రేషన్ 12 ఔన్సులు ఇచ్చితీరాలని ప్రతిపక్షాల డిమాండు:- పనిలో పనిగా పెట్రోలు, కిరసనాయిలు ధరల హెచ్చింపుపట్ల నిరసనకూడా జోడించారు:- కేరళ రాష్ట్రాన్ని పూర్తిగా ఇరవైనాలుగు గంటలసేపు అచేతనంగా ఉంచడానికి అవి రెండూ సహేతుకమైన కారణాలు:- కేరళ ప్రజలకంటే బెంగుళూరులోని పబ్లిక్ రంగం పరిశ్రమల మేనేజిమెంట్లు ఎన్నో రెట్లు నయం:- నిన్న శనివారంనాడు "బెంగుళూరుబంద్" జరిగింది:- ఆ క్రితం రోజునే పబ్లిక్‌రంగం పరిశ్రమల మేనేజిమెంట్లు చక్కగా ఆలోచించి బంద్‌రోజును సెలవుదినంగా ప్రకటించారు:- విప్లవాభిమానంలో మేనేజిమెంట్లు ఎవరికీ తీసిపోరని తద్వారా రుజువు చేశాయి:- హిందుస్థాన్ ఎరోనాటిక్స్, హిందుస్థాన్ మెషిన్ టూల్స్, ఇండియన్ టెలిఫోన్ ఇండస్ట్రీస్ మొదలైనవన్నీ బంద్‌రోజున సెలవు పాటించాయి:-

అభ్యుదయ నిరోధక సంకుచిత వాదులు ఈ సందర్భంలో కొన్ని చొప్పదంటు ప్రశ్నలు వేసారు:-ప్రభుత్వ రంగసంస్థలు కూడా ఇష్టానుసారం బందులో చేరడం ఎంతవరకూ సమర్థనీయం:- బందుల రోజులలో సాధారణంగా శాంతి భద్రతలు కొంచెంవంకరటింకరగాతయారౌతాయి గనుక సిబ్బందిని నిర్బంధంగా పనిలోకి రావాలని సాధించడం కుదరదంటారా? రాష్ట్ర ప్రభుత్వాన్ని గట్టిగా అడిగి రక్షణ ఏర్పాట్లు చేసుకోవచ్చునుగదా? ప్రయివేటు పారిశ్రామిక రంగానికి మార్గదర్శకంగా ఉండవలసిన పబ్లిక్ రంగం మేనేజిమెంట్లు, ధైర్యానికి స్వయంగా వరపడిపెట్టవలసిన మేనేజిమెంట్లు తామే అందరికంటె ముందుగా భయంతో వణకిపోతే ఎలా? ఇలాంటిప్రశ్నలు అసందర్భమైనవి:- ప్రజలలో అశాంతిని మరింత రెచ్చగొట్టి స్వార్థంగా ప్రవర్తించరాదని ప్రతిపక్షాలవారికి ప్రధానిహితవు చెప్పడం బాగుందిగాని అసలు సమస్యను ఆమె సరిగా అర్థం చేసుకోలేదు:- సమ్మెలూ, బందులూజరిపించడంలో స్వార్థం ఎక్కడుంది? పబ్లిక్‌రంగం కార్మిక వర్గాలవారు తక్కిన వారికి ఆదర్శప్రాయంగా ఉండాలని నిశ్చయించారు:- విప్లవాత్మకమైన సమ్మెలుజరిపి అభ్యుదయకరమైన అవినీతికిపాల్పడి ప్రగతిశీలమైన సోమరితనాన్ని అలవరచుకొని దేశానికిండారా సేవచేయదలచు కొన్నారు:- రైల్వే కార్మికులు సమ్మెచేస్తున్నారంటే వాళ్ళ స్వార్థంకోసం కానేకాదు:- అసలే కొరతగా ఉన్న బంగారంవంటి బొగ్గును పొదుపు చేయదలచుకున్నారు:- రైళ్ళునడిస్తే బొగ్గు అనవసరంగా ఖర్చుఅవుతుంది;-అలాగేఎయిర్ లైన్స్ సిబ్బంది వజ్రాలమూటవంటి ఇంధనాన్ని పొదుపుచేసి దేశానికి సేవచేస్తున్నారు:- ప్రతిపక్షాలవారుకూడా కేవలం జనశ్రేయస్సుకోసమే అరాచకం సృష్టిస్తున్నారు:- దేశ సమస్యలకు చికిత్సచేయడంలో వాళ్లు ఒక విశేష చికిత్సావిధానాన్ని చేబట్టారు. అదేమిటంటే "ఉష్ణమ్ ఉష్ణేన శీతలమ్" అనే శాస్త్రీయ సూత్రం:- జాతిని పీడిస్తున్న ప్రతి సమస్యనూ సమ్మెద్వారా పరిష్కరించాలి:-

జీవనావసరవస్తువులకు కొరత ఏర్పడిందా? అయితే పరిశ్రమలనన్నింటినీ మూసివేయాలి:- వ్యవసాయ ఉత్పత్తులమీద దెబ్బ తీయాలి:- కొరతలకు మందు మరిన్ని కొరతలు:- అశాంతికి మందు మరింత అశాంతి:- దేశ సేవ అంటే దేశావసరాలపట్ల బాధ్యతారాహిత్యంగా ప్రవరించడం:- ప్రజాసేవ అంటే ప్రజల్ని మరింత ఇబ్బందులకు గురిచేయడం:- అలా చేస్తే దెబ్బతో వ్యాధులన్నీ కుదిరిపోతాయి:-ప్రతిపక్షాల వారి మతం అది:- నిత్యపల్లవశీలంగా ఉండవలసినజాతి రానురానుకొడిగట్టిపోతున్నదనిఉన్నతమైన ప్రేరణలూ, మౌలికమైన ఆలోచనాశక్తి కోల్పోతున్న జాతిని లఘుసారుల ధీరులల్పబుద్ధులుపరిపాలిస్తున్నాయని ఇటీవల ఒక మేధావి తన ఆవేదన ప్రకటించాడు:- అతడికి వివేకం మందగించింది - తాజా ఆలోచనలు,మౌలికమైన ఆలోచనలూ దేనికి? సకలవస్తు సముదాయానికి కొరత ఏర్పడింది గనుక పొదుపు చేయాలని పాలకు లంటున్నారు:- పాలకులు వాళ్ల ఆలోచనాశక్తిని పొదుపు చేస్తున్నారు:- ప్రతిపక్షాలవారు సమ్మెలూ, బందులూ సర్వరోగ నివారణి వంటివని తీర్మానించారు:- ధరల పెరుగుదల అరికట్టాలా? సమ్మెచేయండి:- కొరతల నివారించాలా? పరిశ్రమల్ని పడుకోబెట్టి ఉత్పత్తితగ్గించండి:- ద్రవ్యోల్బణాన్ని పరిహరించాలా? వీలైనంత గుప్తధనాన్ని సృష్టించి అందులో కొంత వాటా కాంగ్రెసువారికి ఎన్నికల ఖర్చుక్రింద విరాళంగా ఇచ్చేయండి:- పబ్లిక్ సెక్టర్ పరిశ్రమలు పరస్పరం సహాయ నిరాకరణ సూత్రాన్ని పాటించాలి:- ఉదాహరణకు బిలాయ్ రూర్కెలావంటి ఉక్కుకర్మాగారాలకు బొగ్గుకొరత ఏర్పడి అవి కాస్తా పడుకున్నాయి:- బొగ్గు అందించే గనులు, దాన్ని రవాణా చేసే రైల్వేలూ, దాన్ని ఉపయోగించే కర్మాగారాలూ అన్నీ ప్రభుత్వ రంగంలోనే ఉన్నాయి:- అయినప్పటికీ ఉక్కు ఫ్యాక్టరీలకు బొగ్గు రవాణాచేయడానికి వాగెనులు దొరుకవు. దీని మర్మమేమిటో ప్రభుత్వానికి తెలుసునుకాని మనకు చెప్పదు:- ప్రతి గాష్టర్లోనూ ఎన్నికల సందర్భంలో పాలక వర్గంవారుప్రతిపక్షాలతో ఒప్పందాలుకుదుర్చుకుంటారు:-రాష్ట్రాల మంత్రివర్గాలు నిర్మిస్తూంటారు, పునర్నిర్మిస్తూంటారు:-దేశ సమస్యల పరిష్కారానికి వాళ్లకు సమయం చిక్కడంలేదు -ఎంత ఒప్పందాలవల్ల ఏది కాంగ్రెసో, ఏది ప్రతిపక్షమో విభజనగీతలు చెరగిపోయాయి:- ప్రతిరాష్ట్రంలోనూ ఎప్పుడుచూసినాసమ్మెలు, బందులూ నడుస్తూంటాయి:- అలా వేర్వేరుగా నడవడంకంటే ప్రతిమాసంలోనూ నిర్దిష్టమైన కొన్ని తేదీలలో మొత్తం 'భారత్ బంద్' జరిపిస్తే అభ్యుదయానికి విశాలమైన రాజమార్గం తెరచుకొంటుంది:-

ఎయిర్ లైన్స్‌లో లాకౌట్‌పై చర్చ

(1వ పేజీ తరువాయి)

వేతనాల చెల్లింపును ప్రభుత్వం నిలిపివేయడం తప్పు అని శ్రీ మీనన్ అన్నారు.

జనాన్ని లోంగదీసుకోడానికి పనులు పెట్టటం తప్పుఅని ఆయన విమర్శించారు.

ఆవేశ పూరితమైన వాతావరణంలో సుమారు గంటకుపైగా చర్చ జరిగింది.

కాంగ్రెస్‌సభ్యుడు శ్రీ కె హనుమంతయ్య ప్రసంగిస్తూ "ప్రజాస్వామ్యంలో ప్రజాభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకుని పని చేయాలి. అనేక కార్మికసంఘాలు బెదిరించి పరిహారం కోరుతున్నాయని చాలా కాలంగా భావిస్తున్నాము. నాలుగేళ్లలో మొదటిసారిగా ప్రభుత్వం ప్రజల ప్రయోజనాలను కాపాడటానికి గట్టిగా వ్యవహరించినది ఎయిర్‌లైన్స్ పైలట్స్ శ్రీ పి. సి. లాల్ ప్రదర్శించిన సాహసాన్ని దేశభక్తిని అభినందిస్తున్నాం" అని అన్నారు. ఆయన ప్రసంగిస్తున్నపుడు కాంగ్రెస్ సభ్యులు హర్షధ్వానాలు చేసారు.

ప్రభుత్వసంస్థలను స్వైన్‌ఫ్లూ నిపాలని ఫాసిస్టు విధానాలను అనుసరించాలని ప్రభుత్వం భావిస్తున్నదా? అని సోషలిస్టు సభ్యుడు శ్రీ మధులిమాయే ప్రశ్నించారు.

దేశఆర్థిక ఇబ్బందులను ఆసరాగా తీసుకుని గందరగోళాన్ని సృష్టించాలని కొన్ని యూనియన్‌లు, పార్టీలు యత్నిస్తున్నాయని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎస్ వి. మహజన్ అన్నారు.

అహంభావంతో వ్యవహరిస్తున్న యూనియన్ నాయకులకు దేశాన్ని కొల్లగొట్టాలనుకునేవారికి ప్రభుత్వం లొంగదని హామీ ఇవ్వాలని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ భగవత్ ఝా ఆజాద్ కోరారు.

ఉద్యోగులను కొన్ని రాజకీయ పక్షాలు రెచ్చగొడుతున్నాయని, బెదరింపులను ప్రభుత్వం లక్ష్యపెట్టరాదని మరోకాంగ్రెస్ సభ్యుడు శ్రీ శంకర్‌దయాళ్‌సింగ్ కోరారు.

24 గంటలలో గనుక సిబ్బంది పనికి హాజరుకాకపోతే ఎయిర్‌ఫోర్స్ సిబ్బంది ద్వారా విమానాలు నడపాలన్న కాంగ్రెస్ సభ్యుడు శ్రీ శశిభూషణ్ సూచనను మంత్రి తిరస్కరించారు.

కొత్తవిషపు పద్ధతిని ప్రవేశపెట్టడానికి ముందు ఉద్యోగులతో ఒప్పందం కుదుర్చుకోకపోవడంపట్ల మార్క్సిస్టు సభ్యుడు అదినేన్ భట్టాచార్య విచారం వెలిబుచ్చారు.

యూనియన్ల నాయకులు తమ సభ్యుల వైఖరిని గమనించి దుబారాపని పద్ధతుల నిర్మూలనకు అంగీకరించి త్వరగా ఒక ఒప్పందం కుదుర్చుకుని అన్నిరకాల ఉద్యోగులకు లాకౌట్ ఎత్తివేయడానికి పిలుపు కల్పించాలని మంత్రి శ్రీ రాజ్‌బహాదుర్ కోరారు.

దుబారాపని పద్ధతుల నిర్మూలనకు అంగీకరిస్తూ హామీ పత్రాలపై సంతకాలు చేసి ఇండియన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన సుమారు వెయ్యిమంది ఉద్యోగులు పనిలో తిరిగి చేరినట్లు నేటి ఉదయం 10 గంటలకు ఇక్కడకు అందిన సమాచారం వల్ల తెలిసిందని శ్రీ రాజబహాదుర్ చెప్పడం జరిగింది.

ఇతరచోట్లలో ఉద్యోగులు ఇంకా ఎక్కువ సంఖ్యలో పనిలో తిరిగి చేరుతున్నట్లు తెలిసినదని, వివరాలు మాత్రం తెలియలేదని ఆయన తెలియజేసారు.

డి. ఎం. కె. సభ్యుడు శ్రీ కిరుతినన్ మాట్లాడుతూ ప్రభుత్వం ఒక దానివెంట ఒకటిగా వరసనే తప్పులు చేస్తున్నదని అన్నారు.

ఆహార కార్పొరేషన్‌లో అవకతవకల తొలగింపునకు హామీ

దేశానికి సంస్థ చేసిన సేవను విస్మరించవద్దని

లోక్‌సభలో ఫక్రుద్దీన్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబర్ 22 (పి.టి.ఐ)

ఆహార కార్పొరేషన్ దేశానికి చాలా ప్రయోజనకరమైన సేవచేసినదని వ్యవసాయ శాఖమంత్రి శ్రీ ఫక్రుద్దీన్‌అలీ అహమ్మద్ నేడు లోక్‌సభలో అన్నారు. కార్పొరేషన్ ఏ లోపమూ లేకుండా పనిచేస్తున్నదని తాను చెప్పలేనప్పటికీ అయన అన్నారు.

ఆహార కార్పొరేషన్ పని చేస్తున్న తీరుపై జరిగినచర్చలో జోక్యంచేసుకుంటూ మంత్రి పైవిధంగా అన్నారు. ఆహార కార్పొరేషన్ కనక సేవచేసి ఉండకపోతే దేశం యీనాడు ఎంతో క్లిష్టదశలో ఉండేదని మంత్రి అన్నారు.

జనసంఘ్ నాయకులు శ్రీ వాజ్‌పేయి తీర్మానంపై చర్చలో పాల్గొన్న పలువురు సభ్యులు "అవినీతికి నిలయం" అంటూ ఆహార కార్పొరేషన్‌ను విమర్శించారు.

కార్పొరేషన్ పని చేస్తున్న తీరులో కొన్ని లోపాలు, అవకతవకలు ఉన్నమాట నిజమేనని, "అయితే గత ఏడు సంవత్సరాలలో మొత్తంమీద కార్పొరేషన్ పనిని సమీక్షిస్తే దేశానికి మేలు జరిగినదని చెప్పకతప్పదని మంత్రి అన్నారు.

ఆహార కార్పొరేషన్ పని తీరును మెరుగుపరచి, అవకతవకలను తొలగించి, దోషులను శిక్షించగలమని మంత్రి హామీ ఇచ్చారు.

ఆహార ధాన్యాల పంపిణీని కార్పొరేషనుకు అప్పగించే ప్రసక్తి లేదని మంత్రి అన్నారు.

ఆహార కార్పొరేషన్‌లో అవకతవకలను తొలగించి,సంస్థను సక్రమమైన పద్ధతులపై నడిపించాలని కాంగ్రెస్ సభ్యులు, ప్రతిపక్ష సభ్యులుకూడా కోరారు.

ఆహార కార్పొరేషన్ పనిచేస్తున్నతీరుపై శ్రీ వాజ్‌పేయీ విమర్శించారు.

ఆహార కార్పొరేషన్‌లో క్రమశిక్షణా రాహిత్యం, అవినీతి పెచ్చు పెరిగి పోయిందని, శ్రీ శంకర్‌దయాళ్ అన్నారు.

ఆహారకార్పొరేషన్ పనిచేస్తున్న తీరుపై పరిశీలనకు ఉన్నతాధికార సంఘాన్ని నియమించాలని శ్రీ సమర్‌గుహ సూచించారు.

లోకోసిబ్బంది సమ్మెపై మంత్రి ప్రకటన

(1వ పేజీ తరువాయి)

ఖ్యాల, రైల్వే సిబ్బంది ఇతర కేంద్ర సంఘాల ప్రతినిధుల సమావేశం వచ్చేనెల 21న జరగవలదని ఆయన అన్నారు.

లోకో సిబ్బంది సమస్యల పరిశీలనకై ఏర్పాటైన ఖురేషి కమిటి వచ్చే నెల 17వ సమావేశం కావాలని దగా తొందరపడి ఈ సమ్మెకు వారు తలపడడానికి గల కారణం బోధపడడంలేదని ఆయన వివరించారు.

ఖురేషి కమిటి సమావేశాన్ని ఆనవరి 17 కన్నా ముందే ఏర్పాటు చేయగలమని ఆయన తిరిగి వాగ్దానం చేశారు.

సిబ్బందిపై ప్రతీకార చర్యలు, కేసుల కొనసాగింపుగురించి లోకో సిబ్బంది నాయకులు ఈ మాసారంభంలో మంత్రికి వినతి పత్రం సమర్పించిన వివయం మార్క్సిస్టు సభ్యుడు శ్రీ సమర్ ముఖర్జీ ఉదహరించారు.

తమిళనాడులో కేరళలో లోకో సిబ్బందిపై సతీకార చర్యలు గైకొన్న పెక్కు సందర్భాలు తనకు స్వయంగా తెలుసుననీ లోకో సిబ్బంది నాయకుడు శ్రీ రత్న సభాపతిపైగల కేసునే ఉపసంహరించుకోలేదనీ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కళ్యాణసుందరం పేర్కొన్నారు.

ఈ సమ్మె విషయంలో ప్రభుత్వం కఠిన వైఖరి అవలంబించాలని కాంగ్రెస్ సభ్యులు వాదించారు. సమ్మె నాయకులతో చర్చలు జరుపుతున్నందుకై కార్మికమంత్రి శ్రీ రమునాథరెడ్డిని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ భగవత్‌ఝా ఆజాద్ విమర్శించారు.

అయితే శ్రీ రమునాథరెడ్డి జరుపుతున్న యత్నాలను మంత్రి శ్రీ మిశ్రా ప్రశంసించారు.

శ్రీ ఎ. పి. శర్మ కూడా శ్రీ రమునాథ రెడ్డిని విమర్శించారు. ఖురేషి కమిటిని రద్దు చేయాలని ఆయన సూచించారు.

శ్రీ కళ్యాణసుందరం శ్రీ శర్మను సవాలు చేస్తూ "మీరు రైల్వే సిబ్బంది ప్రముఖ నాయకులు కదా, మీరు రైళ్ళనెందుకు నడిపించరు" అని అన్నారు

కాంగ్రెస్ సభ్యులు గలభా చేసారు.

లోకో సిబ్బంది సమ్మెను మితవాద కమ్యూనిస్టు పార్టి బలపరచడం లేదని మంత్రి శ్రీ మిశ్రా అన్నారు. ఎన్నికలలో ఓడిపోయిన ఇతర పతిపక్షాలు లోకో సిబ్బందిని సమ్మెకు పురికొల్పుతున్నాయని కూడా శ్రీ మిశ్రా అన్నారు.

20 మంది లోకో పనివారు ప్రస్తుతం నిర్బంధంతో ఉన్నట్టు మంత్రి పేర్కొన్నారు.

రఘునాథరెడ్డి రాజీ యత్నాల కొనసాగింపు

కేంద్ర కార్మిక మంత్రి శ్రీ రఘునాథ రెడ్డి నేడు రైల్వేశాఖ మంత్రి మిశ్రాతోను, తదుపరి లోకో సిబ్బంది నాయకులతోను చర్చలు జరిపారు. శ్రీ సభాపతి ప్రభృతులతో శ్రీ రెడ్డి రేపు చర్చలు కొనసాగిస్తారు.

లోకో సిబ్బంది కార్యాచరణసమితి సభ్యులు మొత్తం 9 మంది రానిదే నిర్ణయం గైకొనజాలమని శ్రీ సభాపతి అన్నారు.

సమ్మె పరిష్కారానికై తమ సాయశక్తులా యత్నిస్తున్నామనీ, రైల్వే మంత్రి తనతో సహకరిస్తున్నారని శ్రీ రమునాథ రెడ్డి అన్నారు.

ఆగస్టు ఒప్పందం షరతులను వెంటనే అమలు జరపాలనీ, ఇటీవలకట్టి కేసులు, కొత్త కేసులు వెంటనే ఉపసంహరించుకోవాలనీ ప్రధానికి నిన్న అందచేసిన వినతి పత్రంలో కోరామని శ్రీ సభాపతి అన్నారు.

హైదరాబాద్ న్యూఢిల్లీ ఎక్స్‌ప్రెస్‌ను సెంట్రల్ రైల్వేలో సమ్మె దృష్ట్యా రద్దు చేసినట్టు దక్షిణమధ్య రైల్వే ప్రకటించింది. బొగ్గు నిల్వలను పొదుపు చేయడానికై విజయవాడ డివిజన్‌లో మొత్తం 27 పాసింజర్ ఇళ్ళను రద్దు చేశారు.

ఫెర్నాండెజ్‌పై విమర్శ

అఖిల భారత రైల్వే మెన్ ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ జార్జి ఫెర్నాండెజ్ లోకో సిబ్బంది సమ్మెపై బుద్ధిపూర్వకంగా అయోమయమైన ప్రకటనలుచేసి కార్మికులను పెడదారి పట్టించే యత్నాలను మానుకోవాలని అఖిల భారత లోకో సిబ్బంది సంఘం నాయకులు శ్రీ ఎస్. కె. దార్ శ్రీ టి. హనుమయ్య ఒక ప్రకటనలో కోరారు.

లోకో సిబ్బంది మౌలిక కోర్కెలపై శ్రీ ఫెర్నాండెజ్‌కు తన నిర్ణయాలు అభిప్రాయాలను గురించి పట్టుపట్ట చిత్తశుద్ధి ఉన్నట్టయితే ఆయన ముందుకువచ్చి న్యాయమైన హక్కులకోసం సిబ్బంది సాగిస్తున్న పోరాటాన్ని సమర్థించాలని వారు కోరారు.

నేడే ముఖ్యమంత్రికి పౌర సన్మానం

హైదరాబాద్, డిసెంబర్ 22

రేపు విక్టరీప్లే గ్రౌండ్‌వద్ద ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుకు పౌర సన్మానం జరపడానికి అవసరమైన ఏర్పాట్లన్నీ తళతళా జరుగుతున్నాయి. ఈ బహిరంగ సభకు మాజీ రజాకార్ మంత్రి శ్రీ కె. ప్రభాకరరెడ్డి అధ్యక్షత వహిస్తారు.

ఈ సభను కేవలం ముఖ్యమంత్రిని సన్మానించడానికే కాక నగర అభివృద్ధి సచివస్థల నిర్మాణానికి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొనిరావాలనే ఉద్దేశ్యంతోకూడా నిర్వహించ నిశ్చయించినట్లు కన్వీనర్లు శ్రీ ఎమ్. ఎ. సుక్కూర్, శ్రీ బి ఎమ్. రాజన్, శ్రీ బి. బాలకిషన్ నేడొక పత్రికా ప్రకటనలో వివరించారు.

ఈ సన్మాన సభా కార్యక్రమంలో సుమారు 150 సాంస్కృతిక సంస్థలు పాల్గొంటాయని వారు చెప్పారు.

ప్రజలు, విద్యార్థులు, యువకులు అత్యధిక సంఖ్యలో ఈ సభకు హాజరు కావాలని వారు విజ్ఞప్తి చేశారు.

రేపు సాయంత్రం 4 గంటలకు విక్టరీ ప్లే గ్రౌండ్‌వద్ద ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుకు పౌర సన్మానం జరుపనున్న సందర్భంగా యువకులు,విద్యార్థులు మలక్‌పేటలోని సర్వజ్ఞాన్‌పబ్లిక్‌వద్ద మధ్యాహ్నం 3 గంటలకు సమావేశం కావాలనీ,అక్కడ నుండి మలక్‌పేట, లాలాజీ హోటల్, శాంతిరత్న, బాదర్‌ఘాట్‌ల మీదుగా ఊరేగింపు జరుగుతుందనీ సన్మాన సంఘం కన్వీనర్లలో ఒకరు, విద్యార్థి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అయిన శ్రీ బి.బాలకిషన్ నేడొక ప్రకటనలో విజ్ఞప్తిచేశారు.

రజాఅలీకి సతీ వియోగం

హైదరాబాద్, డిసెంబర్ 22

ఎ.ఎన్ ఎస్ వార్తాసంస్థ అధిపతి శ్రీ ఎన్. రజాఅలీ సతి శ్రీమతి జహీరున్నిసా నేటి ఉదయం మరణించారు. నేటి మధ్యాహ్నము అమె భౌతికకాయానికి జరిగిన అంత్యక్రియలకు పలువురు బంధుమిత్రులు హాజరైనారు.

పారిశ్రామిక అభివృద్ధి బ్యాంక్ ఏర్పాటుకు బిల్లు

న్యూఢిల్లీ, డిసెంబర్ 22 (పి.టి.ఐ)

పారిశ్రామికాభివృద్ధి బ్యాంక్‌ను రిజర్వు బ్యాంక్ నుండి వేరుపరచి, స్వతంత్రాధికారాలు గల బ్యాంక్‌గా ఏర్పాటు చేయడానికి ఉద్దేశించిన బిల్లును ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు లోక్‌సభలో ప్రవేశపెట్టారు.

పారిశ్రామికాభివృద్ధి బ్యాంక్‌కు ప్రత్యేకంగా డైరెక్టర్ బోర్డును ఏర్పాటు చేస్తారు. రిజర్వ్ బ్యాంక్‌లో ఉన్న అభివృద్ధి బ్యాంక్ నిధులన్నిటినీ యీ కొత్త బ్యాంకుకు బదిలీ చేస్తారు. రిజర్వు బ్యాంక్ ఇకపిందట దేశంలోని బ్యాంకులపై అజమాయిషీ వహిస్తూ దత్య వ్యవహారాలను మాత్రం నిర్వహిస్తుంది.

దేశంలో ప్రధానమైన ఆర్థిక సంస్థలను పునర్వ్యవస్థీకరించాలనే ఉద్దేశ్యంతో పారిశ్రామికాభివృద్ధి బ్యాంక్‌ను రిజర్వు బ్యాంక్ నుండి వేరుపరుస్తున్నట్లు శ్రీ చవాన్ చెప్పారు.

పరిశ్రమల అభివృద్ధి, ఎగుమతి అవకాశాలు గల పరిశ్రమల అభివృద్ధి, ఇతర సంస్థలకు అవసరమైన పెట్టుబడి సదుపాయం సమకూర్చడం వంటి అంశాలను ఈ కొత్త బ్యాంక్ నిర్వహిస్తుంది. పరిశ్రమలకు ఆర్థిక వనరులు కూర్చే సంస్థలకు ఈ కొత్త బ్యాంక్ నాయకత్వం వహిస్తుందని శ్రీ చవాన్ అన్నారు.

జీవిత బీమా సంస్థ వ్యవస్థలో మార్పు లేవీ ప్రతిపాదించలేదు.

నారాయణఖేడ్ సమితిలో కలెక్టర్ పర్యటన

నారాయణఖేడ్, డిసెంబర్, 22

మెదక్ జిల్లా కలెక్టర్ శ్రీ మహ్మద్ మహమూద్ అలీ పెద్దలను పరిశీలించే నిమిత్తం నారాయణఖేడ్ సమితి గ్రామాలలో ఇటీవల పర్యటన జరిపారు.

ఈ పర్యటన సందర్భంలో శాసన సభ్యుడు శ్రీ ఎమ్. వెంకటరెడ్డి, సమితి అధ్యక్షుడు శ్రీఅప్పారావు పటేల్,తహశీల్దార్ శ్రీ జగదీశ్వర్‌రావు. బి, డి. ఓ శ్రీమతి సి.ఎన్. ప్రమీల అయన వెంట ఉన్నారు.

మార్డి గ్రామంలో హరిజనులకు ఇవ్వాలని ప్రతిపాదించిన ప్రభుత్వ స్థలాన్ని సమిష్టి వ్యవసాయానికి ఉపయోగించాలన్న అభిప్రాయాన్ని కలెక్టర్ వ్యక్తం చేశారు.

ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధంచేసి తనకు పంపించాలని కూడ అయన తహశీల్దారును ఆదేశించారు.

చేతి వృత్తులలో తయారు చేసిన వస్తువులను

ప్రతిభావంతంగా చేసిన ఎగుమతులకు

జాతీయ అవార్డులు

1972 73 ఆర్థిక సంవత్సరంలో చేతితో తయారు చేసిన వస్తువులను ప్రతిభావంతంగా చేసిన ఎగుమతులకు జాతీయ అవారులు/మెరిట్ సర్టిఫికెట్లను మంజూరు చేయుటకు అఖిలభారత చేతిపనుల బోర్డుతో రిజిస్టరైయున్నట్టి చేతితో తయారు చేసిన వస్తువుల ఎగుమతిదార్లనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

దరఖాస్తుఫారాలును అఖిలభారత చేతి పనుల బోర్డు లేదా న్యూఢిల్లీ, బొంబాయి, కలకత్తా, మద్రాసు, మరియు లక్నోలో నున్నట్టి దాని ప్రాంతీయ కార్యాలయముల నుండి పొందవచ్చును.

అన్ని విధముల సక్రమంగా పూర్తి చేసిన దరఖాస్తులను పైన పేర్కొన్న డాక్యుమెంటరీ సాక్ష్యంతో జతపర్చి దిగువ చిరునామాకు 15-1-1974వ తేదీలోగా చేరునట్లు పంపవలెను.

ది డెవలప్‌మెంట్ కమీషనర్ ఫర్ హేండి క్రాఫ్ట్స్
అలిండియా హేండి క్రాఫ్ట్స్ బోర్డు
వెస్ట్‌బ్లాక్ నెం. 7
రామకృష్ణాపురం
న్యూఢిల్లీ-110022

అలిండియా హేండిక్రాఫ్ట్స్ బోర్డు

DAVP 73/484

కర్నూలులోని ప్రభుత్వ ముద్రణాలయ సిబ్బంది వర్గాల మధ్య కొట్లాట

ఒకరి మరణం: నలుగురి అరెస్టు

కర్నూలు, డిసెంబర్ 22 (పి. టి. ఐ)

ప్రభుత్వ ముద్రణాలయ సిబ్బందిలోని రెండు ప్రత్యర్థి వర్గాల మధ్య నిన్నజరిగిన కొట్లాటలో ఒక వ్యక్తి కత్తిపోట్లకు గురై మరణించాడు.

గాయపడిన మరో ఇద్దరిని ఆసుపత్రిలో చేర్చారు.

సిబ్బంది సంఘ ఎన్నికలకుసంబంధించి కొట్లాట జరిగినట్టు భావిస్తున్నారు.

బొగ్గు సరఫరా కాకపోతే విద్యుచ్ఛక్తి కొరత

తమిళనాడు బోర్డు ప్రతినిధిప్రకటన

మద్రాస్, డిసెంబర్ 22 (పి.టి.ఐ)

తమిళనాడులోని దర్శల్ కేంద్రాలకు రానున్న వారాలలో సమృద్ధిగా బొగ్గు సరఫరా కాకుంటే రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి సరవరా పరిస్థితి విషమించగలదని విద్యుచ్ఛక్తి బోర్డు ప్రతినిధి ఒకరు నిన్న ఇక్కడ చెప్పారు.

ప్రస్తుతంఉన్న నిల్వలు పదిమూడు లేక నాలుగు వారాలకు మాత్రమే సరిపోతాయని ఆయన చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

APSRTC

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (హెచ్) కార్యాలయం,
ముషీరాబాదు, హైదరాబాదు.
తేది: 15-12-78

టెండరు ప్రకటన నెం. 7

దిగువ తెల్పిన పనులకు పి డబ్ల్యు.డి, హౌసింగ్ రైల్వేలు, మున్సిపాలిటీలు మరియు ఆర్.టి.సి.లలో రజిస్టర్డైన కంట్రాక్టర్ల నుండి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (హైదరాబాదు), ఎ.పి.ఎస్.ఆర్.టి.సి., ముషీరాబాదు, హైదరాబాదు-20 వారిచే 25-1-1974వ తేది మధ్యాహ్నం 1-00 గంటవరకు సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు అదేరోజున మధ్యాహ్నం 2-00 గంటలకు తెరువబడును. టెండరు షెడ్యూళ్ళను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (హెచ్), ఎ.పి.ఎస్.ఆర్.టి.సి, ముషీరాబాదు,హైదరాబాదు-20 వారి కార్యాలయమునుండి 15-1-1974 తేదినుండి 24-1-1974వ తేది మధ్యాహ్నం 1.00 గంటవరకు పనిచేయు రోజులలో కార్యాలయపు వేళల్లో కొనుగోలు చేయవచ్చును. ప్లానులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (హెచ్) కార్యాలయంలో చూచుకొనే నిమిత్తం ఉంచబడినవి.

| వరుస నెం. | పని పేరు | టెండరు ఫారం రూ. | పూర్తి చేయవలసిన కాలపరిమితి | టెండ

గుప్తరోగముల చికిత్సా కేంద్రము

శ్రీ పురుషులకు కలగకూడదని పెండ్లికన్న ముందు లేక పెండ్లి తరువాత మీకు సంభవించిన సరముల బలహీనత లేక లంటు వ్యాధులు గమనించి శ్రీ డా॥ దేశ్ ముఖ్ ఎమ్ ఎ ఎం ఎస్‌ను సంప్రదించండి. పూర్తి యౌవన సంపద పొందండి: సరముల బలహీనతకు ఎలక్ట్రిక్ మిషనులలో చికిత్స చేయబడును. సమయం: ఉదయం 9.00 నుండి 1.00 వరకు సాయంత్రం 4.00 నుండి 8.30 గంటలవరకు

రూప్ క్లినిక్

దిల్‌షాద్‌టాకీస్ ప్రక్కన, మొదటిఅంతస్తు సుల్తాన్‌బజార్‌రోడ్ హైదరాబాదు. అం. ప. గమనిక: ఆదివారంకూడా తెరచియుండును

కెమల్ ట్రాక్టర్ అండ్ ఇంజనీరింగ్ ఎంటర్‌ప్రైసెస్ లిమిటెడ్

ప్రకటన

హైదరాబాదు, హైదరగూడ. 'ఆల్-రియాజ్' కంపెనీ రిజిస్టర్డ కార్యాలయంలో 10-5-1978వ తేది ఉదయం 11.00గంటలకు వాయిదా వేయబడిన కంపెనీ అసాధారణ సర్వసభ్య సమావేశం జరిగినది. ఈ సమావేశంలో కంపెనీని ప్రయివేటు కంపెనీగా మార్చుటకుగాను ప్రత్యేక తీర్మానము చేయడమైనది. ఈ ప్రతిపాదన ప్రస్తుతము కంపెనీల 1956 చట్టం సెక్షన్ 31 (1) ప్రొవిజన్న ననుసరించి కోరబడిన విధంగా కేంద్ర ప్రభుత్వ అంగీకారానికై ఎదురుచూస్తున్నారు. పై ప్రతిపాదనపై ఎవరికైన ఆక్షేపణ లున్నయెడల వారు ఈ ప్రకటన ప్రచురించిన తేదినుండి మూడునెలలలోగా తమ ఆక్షేపణలను వ్రాత పూర్వకముగా రీజినల్ డైరెక్టరు. కంపెనీ లా బోర్డు, శాస్త్రిభవన్. బ్లాక్ 4. 2వ ఫ్లోర్, 85-మాడాన్‌రోడ్. మద్రాస్-8కు పంపవలెను.

(R-6457)

ఇండియన్ డెటొనేటర్స్ లిమిటెడ్
హైదరాబాద్-500018

వాహనాల అమ్మకానికి టెండరు

దిగువ తెల్పిన వాహనాలకు సీలు వేయబడిన టెండరు కోరబడు చున్నవి.

1. రిజిస్ట్రేషన్ నెం. ఎడివై-4841 (మోడల్ 1970)ను కల్గివున్న ఎంబాసడర్ కారు.
2. రిజిస్ట్రేషన్ నెం. ఎపివై-4174 (మోడల్ 1969)ను కల్గివున్న జీప్ స్టేషన్ వ్యాగన్.
2. రిజిస్ట్రేషన్ నెం. ఎపి ఎఫ్-4247 (మోడల్ 1968)ను కల్గివున్న జీప్ స్టేషన్ వ్యాగన్.

పై వాహనాలన్ని మంచి రిన్నింగ్ కండిషన్‌లో వున్నాయి.

ఆసక్తిగల సీల్డు కవర్లలోనుంచి టెండరు చేస్తున్న వాహనము నెంబరును పైన పేర్కొంటూ ప్రతి వాహనమునకు ధరావతు పైకం రు 600/- (వందవందల రూపాయిలు మాత్రమే)లను కంపెనీ పేరిట డిమాండ్ డ్రాఫ్‌గాగాని లేదా కంపెనీచే ఇవ్వబడిన రసీదును గాని జనవరి 31, కావలసిన వాహనమును పేర్కొంటూ జనరల్ మేనేజరు (పైలాస్) అండ్ అడ్మినిస్ట్రేషన్, ఇండియన్ డెటొనేటర్స్ లిమిటెడ్ హైదరాబాద్- 500018 వారి చిరునామాకు అందజేయాలి. ఆపరులో వారి పూర్తి పోస్టలు చిరునామాను పేర్కొనాలి.

అమ్మకానికి ఆఫరు చేయబడే వాహనాలను కంపెనీ ఆవరణలో 28.12.1978వ తేదీ ఉదయం 10.00 నుండి సాయంత్రం 4.00 గంటల మధ్య చూచుకొనవచ్చును.

టెండరును స్వీకరించుటను ఆలస్యం లేదా 29.12.1978వ తేది మధ్యాహ్నం 2.00 గంటలు.

టెండర్లు 29.12.78వ తేది మధ్యాహ్నం 2.00 గంటలకు కంపెనీ అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయంలో తెరువబడును. గెలుపొందిన టెండరుదారు కంపెనీనుండి సమాచారం అందిన రెండురోజులలోగా మిగిలిన పైకాను లొట్టుగా చెల్లించి వాహనాల డెలివరీని తీసుకొని వెళ్ళాలి లేదా ధరావతు పైకాన్ని కంపెనీ స్వాధీనం చేసుకుంటుంది. గెలుపొందని టెండరర్లకు టెండరు కాలపరిమితి వారంరోజులలోగా ధరావతు పైకం వాపసు చేయబడును.

ఎడతోరకుండా చూపకుండా ఏ టెండరు లేదా అన్ని టెండరు కంపెనీచే తిరస్కరింపబడును.

ఇండియన్ డెటొనేటర్స్ లిమిటెడ్ తరపున

(పి. కె. దివాకరన్)
జనరల్ మేనేజరు- డి పి సి/డి పి ఐ

చిత్రభూమి

త్వరలో ఫిలిం కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వసంకల్పం

జాతీయ ఫిలిమ్ కార్పొరేషన్ ఒకటి త్వరలో ఏర్పాటుచేయగలమని ప్రభుత్వం విశ్వసిస్తున్నదని లోక్‌సభలో సమాచార ప్రసారశాఖలమంత్రి బి. కె. గుజ్రాల్ శుక్రవారంనాడు చెప్పారు.

భారతీయ చలనచిత్రాల ఎగుమతిని ఈ కార్పొరేషన్ అభివృద్ధిపరుస్తుందని ఆయన చెప్పారు. భారతీయ చిత్రాలకు విదేశాలలో గిరాకీ ఉన్నదని, అయితే వాటిని ఎగుమతికి సిద్ధంచేయవలసిన పనులు కొన్నిఉంటాయని అన్నారు. చిత్రాలను డబ్‌చేయడం, లేదా సబ్‌టైటిల్స్ వాయించడం ఇటువంటి చర్యలలో భాగమని అన్నారు.

చలనచిత్రాల ఎగుమతిని ప్రోత్సహించగల సంస్థను అప్పగిస్తూ ఇటీవల తీసుకున్న నిర్ణయం చలనచిత్రాల దొంగదాటు రవాణాను అరికట్టడానికి ఉద్దేశించినదని ఆయన స్పష్టంచేశారు.

అల్లూరి సీతారామరాజు షూటింగ్ ప్రారంభం

కృష్ణ నిర్మిస్తున్న "అల్లూరి సీతారామరాజు" చిత్రాని డిసెంబర్ 12వ తేదీన వాహిని స్టూడియోలో ముహూర్తం జరిగింది. విజయా అధినేత నాగిరెడ్డి కెమెరా స్విచ్ ఆన్ చేయగా, చక్రపాణి క్లాప్ కొట్టారు. తొలిషాటులో కృష్ణ స్వయంగా పాల్గొన్నాడు. ముహూర్తం భారీయెత్తున జరిగినది.

ఈ చిత్రంలో రంగారావు, జగయ్య, గుమ్మడి, శాంతారావు, ప్రభాకరరెడ్డి, చంద్రమోహన్, కుంజం, రాజశ్రీ, విజయనిర్మల, ముక్కామల, రాజనాల, పేకేటి శివరాం, అల్లురామలింగయ్య, త్యాగరాజు మొదలగువారు నటిస్తారు.

సినిమాస్కోప్‌లో నిర్మిస్తున్న ఈ వర్ణ చిత్రాన్ని టెట్‌డోర్‌లో చిత్రీకరించడానికి యూనిట్ సభ్యులంతా వెళ్ళారు. జనవరి 31 వరకు షూటింగ్ జరుగుతుంది. మహారథి మాటలు, శ్రీ శ్రీ. ఆరుద్ర, కోసరాజు, పాటలు వ్రాశారు. ఆదినారాయణరావు సంగీత దర్శకుడు ఎ. రామచంద్రరావు దర్శకులు.

చందూ ఫిలింస్ కొత్త చిత్ర నిర్మాణసంస్థ ప్రొడక్షన్ నెం. 1

వై. యాదయ్య చందూ ఫిలింస్ పేరిట చిత్రనిర్మాణ సంస్థ స్థాపించి-ఒక ప్రయోజనాత్మకమైన చిత్రాన్ని నిర్మించ బూనుకున్నారు. శ్రీ బి. శంకర్ నిర్మాత సంగీత దర్శకులు.

'మనుషులు మట్టిబొమ్మలు' రికార్డింగ్‌లో పూర్తిచేసిన దర్శకులు భాస్కర్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.

ఎస్వీ. రంగారావు, సావిత్రి, పద్మనాభం గారు మరి కొంతమంది కొత్తవారిని కూడా ఎన్నుకున్నారు.

మద్రాసు సూరి-సినిమా అనువాదం చెయ్యగా శ్రీ అప్పలాచార్య సంభాషణలు సమకూర్చారు. శ్రీ ఎ. ఆర్. కె. మూర్తి ఛాయాగ్రహణం నిర్వహిస్తున్నారు.

* * *

'గాలిపటాలు' వచ్చే ఫిబ్రవరిలో విడుదల

తాతినేని ప్రకాశరావు అనిల్ ఆర్ట్స్ పతాకం క్రింద నిర్మిస్తున్న 'గాలిపటాలు' షూటింగ్ కార్యక్రమం పూర్తయింది. డిసెంబరు నెలాఖరులోగా రీ రికార్డింగ్ పూర్తి చేసి-ఫిబ్రవరి నెలలో విడుదల చెయ్యటానికి సన్నాహాలు చేస్తున్నారు.

కృష్ణ, ఎస్వీ. రంగారావు. గుమ్మడి, జగయ్య, పద్మనాభం, రాజనాల. ప్రభాకరరెడ్డి, సావిత్రి, విజయనిర్మల, మంజుల శ్రీవిద్య, మొదలైన వారు నటించారు.

మాటలు: భమిడిపాటి రాధాకృష్ణ సంగీతం: తాతినేని చలపతిరావు కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: తాతినేని ప్రకాశరావు నిర్వహించారు.

శ్రీ తారకరామారావు ద్వారా ఈ చిత్రం తెలంగాణా ప్రాంతంలో విడుదలవుంది.

'గీత'

లోగడ ఇషారా కున్నాలుకలిసి హిందీ చిత్రరంగంలో సంచలనం సృష్టించిన "చేతనా" చిత్రం ఆధారంగా చేతనా ఫిలిమ్స్ టేనర్ కింద దేవరాజ్ తెలుగులో 'గీత' అనే చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రానికి కథ ఇషారా వాసిన "చేతనా" అని చెప్పుకోవడం, హిందీ చిత్రాన్ని యథాతథంగా అనుకరించితీయడం చెప్పుకోదగిన విశేషాలు మరో అంశంకూడా ఉన్నది. ఈ చిత్రం షూటింగ్ ఇంకా కొంత జరగవలసి ఉండగానే కథానాయిక పాత్రధారి లీలారాణి మరణించినది. మిగతా చిత్రాన్ని ఆమెలేనిలోటు కనిపించకుండా పూర్తిచేయడంలో కెమెరామన్ అయిన నిర్మాత చక్కని ప్రతిభచూపాడు.

ముఖ్యపాత్రను లీలారాణి బాగా నే నెట్టుకువచ్చింది. కథానాయకుడుగా కొత్త నటుడు ప్రసాద్‌బాబు వృద్ధిలోకి వస్తాడని పించేవిధంగా నటించాడు. అయినా చిత్రంలో వెలితి కనబడుతుంది. హిందీలో ఉన్న సౌకుమార్యం కనిపించదు. సంభాషణలను నటినటులుభావయుక్తంగా చెప్పకపోవడం దానికి ప్రధానమయిన కారణం. రాజశ్రీ దాదస్పు సంభాషణలు వ్రాయడం మరొక కారణం. నాయికా (పదుపగత్తె) నాయకులు మీరు దేవత, అంటే నువ్వు దేవతవి అంటూ ఉన్నప్పుడు పేషకులు ఎగతాళిగా నవ్వడం ఇందుకు నిదర్శనం.

ఈ చిత్రంతోపాటు లీలారాణి అంతిమ యాత్రఅనే అరరీలు ఒకటిచూపుతున్నారు ప్రచార ప్రకటనలో చెప్పుకున్నట్లు అది జనాన్ని ఆకర్షించి కొంత సానుభూతిని, కొంతడబ్బునుకూడాసంపాదించిపెట్టవచ్చు

జి. కె. మూర్తి దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి సత్యం సంగీత దర్శకత్వం వహించాడు. ఉన్న రెండు పాటలలో ఒకటి బాగా ప్రచారం పొందవచ్చు.

ఈ చిత్రాన్ని తెలంగాణా ప్రాంతంలో ఎస్. ఎస్. ఎ. పి వారువిడుద లంచేశారు.

నేడు సినీగోయర్స్ బ్యాలెట్ పత్రాలపంపిణీ

1972 లో తెలుగు చిత్రాలకు సినీ గోయర్స్ అసోసియేషన్ ఇవ్వదలచిన అవార్డులకు సంబంధించిన బ్యాలెట్ పత్రాలను ఆదివారంనాడు జంట నగరాలలోని నిర్ణీత థియేటర్లలో మొదటిఆటసమయంలో ప్రేక్షకులకు అందజేసే ఏర్పాటు చేసినట్టు అసోసియేషన్ కార్యదర్శి బి. కిషన్ తెల్పుతున్నారు. ఈ బ్యాలెట్ పత్రాలను నింపి ఈ నెల 30 వ తేదీలోగా థియేటర్ లోని బ్యాలెట్ పెట్టెలలో వెయ్యడమో, నేరుగా అసోసియేషనికు పంపడమో చేయాలని, ప్రేక్షకులు ఎన్నుకున్నమూడు చిత్రాలను నిపుణుల కమిటీ పరిశీలించి ఉత్తమమైన దానిని నిర్ణయిస్తుందని అన్నారు.

"అభిమానవంతులు"

శ్రీ రామకృష్ణా ఫిలిమ్స్‌వారి "అభిమానవంతులు" కథ కొత్తదేమీ కాదు. కోడుకున్న వ్యక్తికోసం లక్షాధికారి అయిన తండ్రిని కాదని పేదరికం అనుభవించడానికి వెళ్ళిన సీతల కథలు తెలుగులో చాలా వచ్చాయి. కాని "అభిమానవంతులు" లో ఆ పాత కథను చెప్పినరీతిలో కొత్తదనముంది. సహజత్వం ఉంది. నిండు మనసులు ఉన్నాయి. సినిమాలకు మాత్రమేపరిమితమైపోయిన కృత్రిమత్వం లేదు. మనిషిని దేవతగానో, రాక్షసిగానో మార్చిచూపే రాగద్వేషాలు లేవు.

పూనా ఫిలిమ్ ఇన్‌స్టిట్యూట్‌లో పట్టం పుచ్చుకున్న దర్శకుడు కె యస్. రామిరెడ్డి బాబీజ్ సినిమా ఫార్ములాల ఒరవడిలో పడిపోకుండా కొత్తదనపు నడిచారు. దానికితోడు రంగారావు, శారద, అంజలి దర్శకుడు ఊహించిన నటనను ఇవ్వగల సమర్థులుమని రుజువు పరచుకున్నారు. కృష్ణంరాజుకూడా అవకాశమున్న మేరకు తన ప్రతిభ చూపాడు. రాజబాబు రమాప్రభల హాస్యం కూడా ఎబ్బెట్టుతనం లేకుండా ఉండటం విశేషం.

చిత్రంలో పల్లెవాతావరణాన్ని ఎంత సహజంగా చూపారో, పట్నవాసపు జీవితంలో ప్రలోభాలనుకూడా అలాగే చిత్రీకరించారు.

ఎంత అభిమానవంతుడననుకున్నా అబద్ధపు స్మగ్లింగ్ కేసులో దొరికిపోయి లాకప్‌లో పశ్చాత్తాపడు రావురావు వెళ్ళి జాయిన్ ఇవ్వడంవంటి దృశ్యాలు యదార్థ జీవితంలో అత్యంత సహజమైనదృశ్యాలు సినిమాలలో అరుదుగా కనిపించే దృశ్యాలు ఈచిత్రంలో ప్రత్యేకతలు.

రాజశ్రీసంభాషణలు సిగ్గుహంతో వాసినట్టు స్పష్టమవుతున్నది. అయినా కొన్ని సన్నివేశాలలో సంభాషణలు జోక్యకుండా ఉండటం ద్వారా ఎక్కువ భావాన్ని చూచే వాళ్ళకు అందించవచ్చునని ఇందులోనిన్ని వేళాలే చెబుతున్నాయి. కోదండపాణి సంగీతం చిత్ర వాతావరణానికి అనుగుణంగా ఉన్నది. పూర్ణచారి ఈచిత్రాన్ని విడుదల చేశారు.

'దొరబాబు' వర్ణచిత్రానికి నీలేరులో షూటింగ్

ఫణి మాధవి కంబైన్స్ పతాకం కింద నిర్మాతలు సుబ్బారావు, రాజేంద్రప్రసాద్ నిర్మిస్తున్న 'దొరబాబు' అవుట్‌డోర్ షూటింగ్ నవంబర్ 25 నుండి 30 వ తేదీ వరకు నీలేరు ప్రాజెక్ట్‌లో జరిగింది యాభై మంది డాన్సర్లు పాల్గొన్న – 'చందగిరి చందయ్య' అనే యుగళగీతం ముఖ్య నటులు మంజుల—నాగేశ్వరరావులో చిత్రీకరించారు.

నిర్మాణంలో ఉన్న ప్రాజెక్ట్ దృశ్యాలు కూడా చిత్రీకరించారు.

డిసెంబరు 17 నుండి 25 వరకూ హైదరాబాద్ శ్రీ సారథి స్టూడియోలో జరిగే షెడ్యూల్‌లో హీరో ఇళ్ళు, జైలు దృశ్యాలు, చిత్రీకరిస్తున్నారు. ఈ షెడ్యూల్‌లో నాగేశ్వరరావు, మంజుల, జగ్గయ్య, చంద్రకళ రాజబాబు, గిరిబాబు మున్నగువారు పాల్గొంటారు.

'అన్నా చెలెల అనురాగం' అనే పాట నాగేశ్వరరావు, చంద్రకళలతో చిత్రీకరిస్తున్నారు.

జగయ్య, గుమ్మడి, శాంతకుమారి అతిథి నటులుగా పాలొంటున్న యీ చిత్రానికి మాటలు: మహీరథి వ్రాశారు. సంగీతం: జి. వి. రామచనాయుడు, కెమెరా: సి.ఎన్. ఆర్. స్వామి, దర్శకత్వం: తాతినేని రామారావు, లక్ష్మి ఫిలిమ్స్ ద్వారా విడుదలవుతుంది.

దీర్ఘరోగులకు ఉత్తమ సిద్ధవైద్యము

శ్రీ పురుషులు సరముల బలహీనతచే కృశించుచు చిగురు పడవద్దు ఉబ్బసము దమ్ము కుష్ఠు టొల్లి చర్మ వ్యాధులు కడుపులో నొప్పి లెవుడు పొస్టు ద్వారా కూడా చికిత్స చేయబడును.

శ్రీ బాలజీ వైద్యశాల డా॥ దేవర టి. వి. రోడ్ తెనాలి ఫోన్ 551
బ్రాంచి 9 డి శివాజీస్ట్రీట్, మద్రాసు-17

(SUVARNA)

లాంసా
స్పెషల్ టీ
లంసా
చాకొలెట్ టీ

ఒకసారి ప్రయత్నించి రుచి చూడండి

పక్కీ వదలి పెట్టరు



నీలగిరి టీ ఎంపోరియం
మోజంజాహి మార్కెట్, హైదరాబాద్

తూఫాన్ జర్దా

కేసరిపత్తి : నెం 36

ముడివస్తువులు తూఫాన్ మరియు సెంట్లుధరలు పెరిగినందువల్ల 1.12.78వ తేదీ నుండి మా రేట్లను కొద్దిగా పెంచవలసి వస్తోంది. ఈ కారణంగా మా అభిమానులందరు ఎప్పటివలెనే తమ పూర్తిసహకారాన్ని ఇవ్వగలరనివిశ్వసిస్తున్నాము

తూఫాన్ పెద్ద డబ్బా 50 గ్రా : డజను ఒకటికి రు 33-1
తూఫాన్ చిన్నడబ్బా 12 1/2 గ్రా: డజను ఒకటికి రు 9-1

తయారీదారులు:
సాల్గూరామ్ కాశీనాథ్
లాలాపురా, వారణాసి

(M.A.S)



ఫోలితియాన్ 1000

నూతన క్రిమిసంహారి

BAYER నాణ్యతగల బేయర్ క్రిమిసంహారకమందులు

ప్రఖ్యాత శ్రేణిలోనికి చేర్చుకొన్న ఫోలితియాన్ అన్ని చీడ పురుగులను నాశనంచేసే ఒక అధునిక క్రిమిసంహారిణి. ఇతర పశువులకు తక్కువ విషప్రమాణంతల ఫోలితియాన్ స్ప్రేయర్లతోనూ, మిస్టుబ్లోయర్లతోనూ వాడవచ్చును.

ప్రతి ప్యాకెట్‌లో వున్న కరపత్రాన్ని బాగా చదివి అందులో చెప్పిన ప్రకారం అన్ని పైరులపైనా వాడండి.

వాడిన వెంటనే శక్తివంతంగా పనిచేస్తుంది. అయినను మందు నిలువ సమస్యలనీయదు.

ఫోలితియాన్ 1000

4/482 (760)

ఈవారం ఫలితాలు

23-12-1973 నుండి 29-12-1973 వరకు

రచన:- ప్రొఫెసర్ మూర్తి, ఎం.ఏ, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రాలజీ 1-9-1113/20, దయానందనగర్, విద్యానగర్, హైదరాబాద్-44

గ్రహస్థితి

కుజుడు మేషంలో;
శని, కేతువులు మిథునంలో;
బుధ, రవి, రాహువులు ధనుస్సులో;
గురు, శుక్రులు మకరంలో;
చంద్రుడు వృశ్చికం, ధనుస్సు, మకర కుంభాలలో;

మేషం

(అశ్వని, భరణి, కృతిక 1, ఎప్రిల్ 15 మే 14 మధ్య పుట్టిన వారికి)

దైవికి అందిన డబ్బును ఎంతో జాగ్రత్తగా భద్రపరచుకొనడం అవసరం. ఏ విషయంలోనూ దుబారా ఖర్చు జరగకుండా ఎంతో జాగ్రత్త పడగలరుఉంటుంది తప్పకుండా మీకు డబ్బుఇస్తానని బాగ్దానం చేసినవారు సైతం అవసర సమయంలో ఆదుకొనలేకపోతారు. దానికితోడుఅదనపు ఖర్చులు ఎదురౌతాయి. మీరీ వారంలో ఏ ముఖ్య కార్యక్రమాలు తలపెట్టుకున్నా వాటిని శుభకరమని వారాలలో నిర్వహించ వలసియుంటుంది. ఇతరుల పై కాస్త భారాన్ని వదలి మీరు విశ్రాంతి తీసుకొన యత్నించడం హానికరమే అవుతుంది వృత్తులలో వ్యాపారంలో మార్పులు చేయడానికిది సమయంకాదు. ఉద్యోగాలలో ఉన్నవారు తమపై అధికారులరుండి మాటరాకుండా జాగ్రత్త పడడం అవసరం.

వృషభం

(కృతిక 2,3,4, రోహిణి, మృగశిర 1,2 మే 15 జూన్ 14 మధ్య పుట్టినవారికి)

కొన్ని ముఖ్య విషయాలలో ఒత్తిడులు తప్పకపోయినా మామూలు వ్యవహారాలు మీరు కొంత విజ్ఞతతో, సంతృప్తిని ఇవ్వగలవిగా ఉంటాయి. మీ ఆరోగ్యస్థితి గత రెండు మూడు వారాలకంటే మెరుగుగా ఉంటుందని చెప్పవచ్చు. మీకు ఇతరుల నుండి రావలసిన డబ్బు సకాలంలో మీ చేతికి అందుతుంది. కాని ఖర్చులు హెచ్చుగానే ఉంటాయి. ఈ వారమంతా నిర్విరామంగా పనిచేయడంవల్ల మీ ఆరోగ్యంలో కొంత లోపం కలిగే సూచనలున్నాయి. స్నేహితులు, వ్యాపారాలు అభివృద్ధికరంగానే సాగిపోతాయి. ప్రయాణాలు చేసేప్పుడు జేబుదొంగల పట్ల అప్రమత్తంగా వ్యవహరించడం అవసరం.

మిథునం

(మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 జూన్ 15 జూలై 14మధ్య పుట్టినవారికి)

మీ వృత్తి వ్యాపారాలలో మీరు ఊహించని సమస్యలు ఎదురవుతాయి. మీకు ఇవ్వవలసిన డబ్బు బదులు ఇవ్వనివారు ఇప్పుడు మీపైఒత్తిడి చేసేసూచనలున్నాయి మీకు ఎంతగా ప్రయత్నించినా మీకు ఇతరులనుండి రావలసిన డబ్బు వసూలుకావడం చాలా కష్టమవుతుంది. మీకుటుంబమందలి వ్యక్తుల ఆరోగ్యంలో లోపంవల్లకూడా మీరు కొంత ఆందోళనచెందుతారు. సోమ మంగళవారాలలో మీరు తలపెట్టుకున్న ప్రయాణాలు మాత్రం ఏ కొంతయినా ప్రయోజనకరంకాగలవు. ఉద్యోగులు తమపై అధికారుల మెప్పునుపొందడానికై నిర్విరామంగా కృషి చేయవలసియుంటుంది.

కర్కాటకం

(పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష జూలై 15 ఆగస్టు 14 మధ్య పుట్టినవారికి)

మీరీవారంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు చాలాభాగం విజయవంతం కాగల్గునని చెప్పవచ్చు. ఉన్నతస్థాయిగల మీ మిత్రుల సహాయసహకారాలు మీకు తప్పక లభిస్తాయి. సాహిత్య కళారంగాలలో మీ ప్రతిభకు రాణింపు ఏర్పడుతుంది. నూతన ఆదాయ మార్గాలు కానవస్తాయి. వృత్తులు, వ్యాపారాలు త్వరితమైన అభివృద్ధిని సాధించగలవు. కోర్టు వ్యవహారాలు మీకు అనుకూలంగానే పరిష్కారం కాగలవు. రాజకీయ నాయకులు సమాజంలో తమ పలుకుబడిని పెంచుకొనగలరు. ఇతరులనుండి ఏదోవిధంగా సహాయపడగల అవకాశం ఏర్పడుతుంది.

సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర); ఆగస్టు 15 సెప్టెంబర్ 14 మధ్యపుట్టినవారికి

కుటుంబ సభ్యులవారాలలో మీరు తలపెట్టుకున్న కార్యక్రమాలు కొన్ని మాత్రం విజయవంతం కాగల్గుతాయి. కాని మీరు మీ ఆశయ సిద్ధికై నిర్విరామంగా కృషి చేయవలసియుంటుంది. మంగళ బుధ వారాలలో మీ ఆరోగ్యంలో లోపం కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడం అవసరం మీ వ్యక్తిగతవ్యాపారాలలోఏవో సమస్యలు ఎదురౌతూనే ఉంటాయి. కాని మీరు మీ సమయస్ఫూర్తితో వాటిని చక్కదిద్దుకోగలరు పరిష్కరించి నెయగలుతారు. ఉన్నతస్థాయిగల వ్యక్తులతో పరిచయం ఏర్పడుతుంది. ప్రయాణాలు కొంత ఆలస్యంగానైనా తగు ప్రయోజనాన్ని సాధిస్తాయి.

కన్య

(ఉత్తర 2,3,4, హస్త,చిత్త 1, 2 సెప్టెంబరు 16-అక్టోబరు 14మధ్య పుట్టినవారికి)

అత్యధికంగా ఈవారం మీకు సంతృప్తి నిచ్చుగలుతుందనే చెప్పవచ్చు. ఈ వారమంతా మీచేతికి ఏదోరీతిగా డబ్బు అందుతూనే ఉంటుంది. కాని ఖర్చులు హెచ్చుగా ఉండడంవల్ల ఆశించినంత హెచ్చు మొత్తాన్ని నిలువచేసుకొనే పరిస్థితి వచ్చకపోవచ్చు. మీ కుటుంబంలో శుభ కార్య ప్రయత్నాలు నెరవేరుతాయి. బంధుమిత్రుల రాక మీకు ఆనందాన్ని చేకూరుస్తుంది. సాహిత్య కళారంగాలలో మీ ప్రతిభకు రాణింపు ఏర్పడుతుంది. నూతన ఆదాయ మార్గాలు కానవస్తాయి. వృత్తులు, వ్యాపారాలు అభివృద్ధికరంగానే సాగిపోతాయి. కోర్టు వ్యవహారాలు మీకు అనుకూలంగా పరిష్కారం కాగలుగుతాయి.

తుల

(చిత్త 3,4, స్వాతి, విశాఖ 1,2,3 అక్టోబరు 15నవంబరు 14 మధ్యపుట్టినవారికి)

ఉద్యోగాలలో అభివృద్ధి చేసున్న ప్రయత్నాలు కలసివస్తాయి. ఈవిషయంలో ఉన్నతస్థాయిగల మీ మిత్రుల సహకారం మీకు లభిస్తుంది వృత్తులు, వ్యాపారాలు అభివృద్ధికరంగా సాగిపోతాయి. సోమమంగళ వారాలలో మీ చేతికి కొంత డబ్బు అందుతుంది. కాని మీరు తప్పనిసరిగా కొన్ని విలువైన వస్తువులు కొనుగోలు చేయవలసియుంటుంది. మీరీవారంలో తలపెట్టుకున్న ప్రయాణాలు వాయిదా పడే సూచనలున్నాయి. రాజకీయ నాయకులు సమాజంలో తమ పలుకుబడిని పెంచుకొనగలుతారు. మీకు ఇతరులనుకూడా ఏదోవిధంగా సహాయపడగల అవకాశం ఏర్పడుతుంది.

వృశ్చికం

(విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ నవంబరు 15 డిసెంబరు 14 మధ్య పుట్టినవారికి)

గతవారంకంటే ఈవారం మీ కొంతగా మెరుగని తప్పక అనిపిస్తుంది మీకు ఇతరులనుండి రావలసిన డబ్బు సకాలంలో మీ చేతికి అందుతుంది. కాని ఖర్చులు చాలా హెచ్చుగా ఉండడం వల్ల మీ మాతృమూర్తియందు చేసుకొనే మీరు చదువు ఖర్చు, శనివారాలలో మీరు తలపెట్టుకున్న కార్యక్రమాలు విజయవంతం అవుతాయి. కాని మీరు మీ ఆశయ సిద్ధికై నిర్విరామంగా కృషి చేయవలసియుంటుంది. ఉద్యోగాలలో ఉన్నవారికి బదిలీసూచనలున్నాయి. వృత్తులు, వ్యాపారాలు అభివృద్ధికే సూచిస్తున్నాయి.

ధనుస్సు

(మూల పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 డిసెంబరు 16నవంబరు 15మధ్యపుట్టినవారికి)

మీ కృషిచే మీ అభివృద్ధి అధికరిస్తుంది. మంగళ బుధ వారాలలో మీరు తలపెట్టుకున్న కార్యక్రమాలు తప్పక విజయవంతం కాగల్గుతాయి. ఏ విషయంలోనూ, బాధ్యతలను ఇతరులపై వదలడం మంచిదికాదు. వృత్తి వ్యాపారాలోమార్పులు చేయడానికిది అనువైన సమయంకాదు. ఉద్యోగాలలో ఉన్నవారు తమ వాక్చాతుర్యంతో పై అధికారుల మెప్పును పొందగలుతారు రాజకీయ నాయకులుసమాజంలో తమ పలుకుబడిని పెంచుకొనగలరు ఈ వారంలో మీరుతలపెట్టుకున్న ప్రయత్నాలు విజయవంతం కాగలవు మీ గృహంలో శుభకార్య ప్రయత్నాలు నెరవేరుతాయి.

మకరం

(ఉత్తరాషాఢ 2 3 4, శ్రవణం, ధనిష్ఠ 1 2 జనవరి 14-ఫిబ్రవరి 14మధ్యపుట్టినవారికి)

మీరు ఏముఖ్య కార్యక్రమాలు తలపెట్టుకున్నా వాటిని నిర్వహించడంలో ఎంతో పట్టుదలతో వ్యవహరించవలసి యుంటుంది మీ ప్రయత్నాలకు ఏవో అటంకాలు ఎదురౌతూనే ఉంటాయి. కాని మీరు వాటిని అధిగమించి ముందుకు పోగల్గుతారు. ఆర్థిక పరిస్థితి ఈ వారంలో అంతగా సంతృప్తి నీయలేక పోవచ్చు అవసరాలకు సరిపోయే డబ్బు మాత్రమే మీచేతికి అందుతుంది కొన్ని ముఖ్యకార్యక్రమాలను ధనాభావంవల్ల వాయిదా వేయవలసి యుంటుంది మిగిలినదంతా నిర్విరామంగా కృషి చేయడంవల్ల ఆరోగ్యంలో లోపం కలిగే సూచనలున్నాయి.

కుంభం

(ధనిష్ఠ 3,4,శతభిషం,పూర్వాభాద్ర 1 2,3 ఫిబ్రవరి 15-మార్చి 14మధ్య పుట్టినవారికి)

మీరు ఈవారంలో తలపెట్టుకున్న ప్రయాణాలు తప్పక విజయవంతం కాగలవు. ఉద్యోగంలో అభివృద్ధికి చేసున్న ప్రయత్నాలు త్వరలో విజయవంతం కాగల్గుతాయి. ఈ విషయంలో ఉన్నతస్థాయిగల మీ మిత్రుల సహకారం మీకు లభిస్తుంది వృత్తులు, వ్యాపారాలు అభివృద్ధికరంగా సాగిపోతాయి. సోమమంగళ వారాలలో మీ చేతికి కొంత డబ్బు అందుతుంది. కాని మీరు తప్పనిసరిగా కొన్ని విలువైన వస్తువులు కొనుగోలు చేయవలసి యుంటుంది. మీరీవారంలో తలపెట్టుకున్న ప్రయాణాలు వాయిదా పడే సూచనలున్నాయి. రాజకీయ నాయకులు సమాజంలో తమ పలుకుబడిని పెంచుకొనగలుతారు. మీకు ఇతరులనుకూడా ఏదోవిధంగా సహాయపడగల అవకాశం ఏర్పడుతుంది.

మీనం

(పూర్వాభాద్ర 4, ఉత్తర

30వ తేదీలోగా తాత్కాలిక సహాయం పకటించకపోతే సమ్మె

ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ ఉద్యోగుల ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 22

మే నెలలోగా గనుక ఈ నెల 30వ తేదీలోగా తాత్కాలిక సహాయాన్ని ప్రకటించకపోతే ఈనెల 1న ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ ఉద్యోగులు సమ్మె జరుపుతారని ఆంధ్ర ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ అధి ఇ.డి.యా సిబ్బంది సంఘ ప్రకటించారు.

ఈనెల 13న జరిగిన సిబ్బంది సమావేశంలో పై మేరకు నిర్ణయం గైకొన్నట్లు సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ వి.పురుషోత్తం ఒక ప్రకటనలో తెలిపారు.

ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రానికి రాజమల్లు ప్రారంభోత్సవం

ఆదిలాబాద్, డిసెంబర్ 22

రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కె.రాజమల్లు ఈ నెల 17 నుండి 21 వరకు ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించారు. ఆదివారం గ్రామంలో గిరిజనులు స్వచ్ఛందంగా నిర్మించిన ఇరుప్రసూతి ఆసుపత్రి సందర్శించారు. ఇందులో హెల్త్ సబ్ సెంటరును ఆయన ప్రారంభోత్సవం చేసారు. కోసిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, అసిఫాబాద్ తాలూకా ఆస్పత్రిని ఆయన సందర్శించారు. సుందిళ్ళలోను, అసిఫాబాద్‌లోను కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన పసంగించారు. చెన్నూరులోను, జైపూర్‌లోను బహిరంగ సభలలో ప్రసంగించారు.

SOUTHERN REGIONAL CENTRE
INDIAN COUNCIL OF SOCIAL
SCIENCE RESEARCH
OSMANIA UNIVERSITY LIBRARY
HYDERABAD-500007.

యు.పి. ఎన్నికలలో సి.పి.ఐతో సర్దుబాట్లు

చర్చలకు కాంగ్రెస్ అగ్రనాయకుల నిర్ణయం

న్యూఢిల్లి, డిసెంబర్ 22 (పి.టి.ఐ)

త్వరలో ఉత్తర ప్రదేశ్ విధానసభకు జరుగనున్న ఎన్నికలలో మితవాద కమ్యూనిస్టుపార్టీతో సర్దుబాటు చేసుకోవడానికిగాను చర్చలు ప్రారంభించాలని కాంగ్రెస్ అగ్రనాయకులు నిర్ణయించారు.

రాష్ట్ర పరిస్థితినిబట్టి అవసరమైతే మితవాద కమ్యూనిస్టు పార్టీతో సర్దుబాటు చేసుకోవడానికి అనుమతించాలని 1971 లో కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీ బోర్డు నిర్ణయాన్ని సమీక్షించడం అవసరమని గత రాత్రి జరిగిన అసమావేశంలో అభిప్రాయపడ్డారు.

1971లో లోక్‌సభకు జరిగిన అర్థాంతర ఎన్నికలలోనూ, 1972 విధానసభ ఎన్నికలలోనూ మూడా కొన్ని స్థానాలను మితవాద కమ్యూనిస్ట్ పార్టీకి వదలివేసారు.

యు. పి. సి. సి. ఎన్నికల సంఘం సమావేశమైన సందర్భంలోకి లక్నోలో అనధికారికంగా మితవాద కమ్యూనిస్టుపార్టీతో చర్చలు జరుపుతారు. ఆసమావేశానికి శ్రీయుతులు ఉమాశంకర్‌దీక్షిత్, చంద్రభాన్ గుప్తాదిగా హాజరవుతారు.

మితవాద కమ్యూనిస్టుపార్టీ యు.పి.శాఖ కార్యదర్శి రమేశ్‌సిన్హాతోటి, పార్లమెంటు సభ్యుడు జడ్. ఎ. అహ్మద్‌తోటి తమ సంకేత పూర్వక చర్చలు జరిగాయి.

సుమారు 60 సీటులకు పోటీచేయాలని సూచించినట్లు మితవాదికమ్యూనిస్టుపార్టీ ప్రకటించి ది.

వీరి నుండి 80 స్థానాలకంటే ఎక్కువ ఆపార్టీకి కేటాయించరాదని కాంగ్రెస్‌వర్గాలు వారు భావిస్తున్నారు.

కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాను పార్టీ నేల 10వ తేదీన ప్రకటించగలరని భావిస్తున్నారు. ఉనవరి 6వ తేదీనుండి 9వ తేదీ వరకూ కేంద్ర ఎన్నికల సంఘం ఇక్కడి సమావేశం జరుపుతుంది.

ఆదిలాబాద్‌లో రజకులకు 15 ఇస్త్రీపెట్టెల పంపిణీ

ఆదిలాబాద్, డిసెంబర్, 22

ఆదిలాబాద్ రజక సహకార సంఘానికి చెందిన 15 మంది సభ్యులకు రాష్ట్ర ఆరోగ్య మంత్రి శ్రీ కె. రాజమల్లు ఈనెల 18న ఇస్త్రీ పెట్టెలు పంపిణీ చేసారు. ప్రభుత్వం ఈ సహకార సంఘానికి 8 వేల రూపాయలు మంజూరు చేసింది. ఇస్త్రీపెట్టెతో పాటు ఒకొక్క సభ్యునికి పీపా, టీబుల్, కోడ్రాడ్‌తోపాటు కూడా సరఫరా చేసారు.

వెంగళరావుకు గంగపుత్ర సంఘం అభినందనలు

హైదరాబాద్, డిసెంబర్ 22

కాకినాడకు చెందిన శ్రీ వై. సత్యనారాయణ నాయకత్వంగల నగర గంగపుత్ర సంఘ ప్రతినిధి బృందం మొన్నటి ముఖ్యమంత్రి శ్రీ జి. వెంగళరావును, రవాణాశాఖ మంత్రి శ్రీ జి. లక్ష్మీకాంతారావును కలుసుకొని నూతన పవర్‌పాలిటిక్స్ స్వీకరించిన సందర్భంగా వారికి హృదయ పూర్వకంగా అభినందనలు తెలిపారు.

గంగపుత్ర సంఘీయులకు తగువిధంగా తోడ్పడగలమని వారు ప్రతినిధివర్గానికి హామీ ఇచ్చారు.

తెలంగాణా పురాతన ఆర్కాలజీ ముస్తాజర్ల సంఘం

సికింద్రాబాద్, డిసెంబర్ 22

కళుదుకాజుల కార్మికసంఘం అధ్యక్షుడు శ్రీ కాటం యాదయ్యగౌడ్ అధ్యక్షతన ఇటీవల ఇక్కడ పురాతన ఆర్కాలజీ ముస్తాజర్ల సమావేశం జరిగినది.

తమ సమస్యల పరిష్కారానికై తెలంగాణా పురాతన ఆర్కాలజీ ముస్తాజర్ల సంఘం" పేరుతో ఒకసంస్థను ఏర్పాటుచేసుకోవాలని సమావేశంలో నిర్ణయం గైకొన్నారు.

ఆదాయం పన్నుశాఖలో అసమర్థతపై లోక్‌సభలో విమర్శ

చట్టం సవరణ చేయాలని అమోదం

న్యూఢిల్లి, డిసెంబర్ 22 (పి.టి.ఐ)

స్థానాని స్వాధీనానికి చర్య తీసుకునేందుకు గల పరిమితిని ఆరు నెలలనుండి 6 నెలలకు పెంచడానికి ఉద్దేశించిన ఆదాయంపన్ను చట్టం సవరణ బిల్లుపై లోక్‌సభ నిన్న ఆమోదించింది.

ఆర్థికశాఖ సహాయ మంత్రి శ్రీ కె.ఆర్. గణేశ్ దాఖలుపరచిన మూడు సవరణలు, అమ్మకం పన్నుకు మధ్య 15 రోజుల కన్నా తక్కువండి అటి ఆస్తిబదిలీ చేయకుండా నిషేధించడం, ఈ ప్రదేశ విక్రయాలలో గరిష్ఠపరిమితి ఏమీ యోగించబడినదని అధికారులు సంతృప్తి చెందినప్పుడు ఆ ఆస్తిని స్వాధీనం చేసుకోవడానికి చర్యలు గైకొనవచ్చు నని తెలిపారు.

అదాయం పన్నుశాఖలో అసమర్థత పెరిగి పోయినదని, పెద్ద మొత్తాలు అడిగే బదులు కాని చిన్నమొత్తాలు అదికారులు అనవసరంగా పట్టిస్తున్నారని కాంగ్రెస్ సభ్యులు పరిపరి సభ్యులు విమర్శించారు.

1972 లో యా చట్టం అమలులోకి వచ్చిన తరువాత అసలు స్వాధీనానికి 28 లక్షల నోటీసులు జారీచేసారని అంత వరకు ఏ ఆస్తిని స్వాధీనం చేసుకోలేదని కూడా శ్రీ గణేశ్ చెప్పారు.

జనగామ మున్సిపాల్టీకి అదనపు సిబ్బంది నియామకానికై విజ్ఞప్తి

జనగామ, డిసెంబర్ 22

జనగామ పట్టణం అభివృద్ధి చెందుతున్నందువల్ల స్త్రీపురు షదివర కార్మికుల పరిమాణం పెరిగి పోతున్నదనీ, ఈ పరిస్థితిని తగ్గించడానికై అదనంగా కార్మికులను నియమించాలని పట్టణ మున్సిపాల్టీ పరిపాలక సంఘం విజ్ఞప్తి చేసింది.

లోటును భర్తీ చేయాలని కూడా వీరు విజ్ఞప్తి చేశారు.

సమావేశానికి శ్రీ యాదగిరి అధ్యక్షత వహించారు.

నగరంలోని భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీలో ఉత్పత్తి పెంచడానికి చర్యలు

పార్లమెంట్ సభ్యుల కమిటీ నివేదికలో సిఫార్సు

న్యూఢిల్లి, డిసెంబర్ 22 (పి. టి. ఐ)

భారీ విద్యుత్ పరికరాల కర్మాగారం హైదరాబాదు హరిద్వార్ యూనిట్లలో ఉత్పత్తి పెంచడానికి, తద్వారా కంపెనీకి నష్టాలు తగ్గించడానికి చర్యలు గైకొనాలని ప్రభుత్వరంగ సంస్థల కమిటి సిఫార్సు చేసినది.

కమిటీ 48వ నివేదికను నిన్న లోక్‌సభకు సమర్పిస్తూ సరాసరి ఉత్పత్తులను పూర్తిచేసి నిర్ణీత తేదీలలో సరఫరాలను గడువు పొడిగించాలని సిఫార్సు చేసినది. వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు, విద్యుచ్ఛక్తి బోర్డులు విద్యుత్ పరికరాల సంస్థ నుండే తమకు అవసరమైన సామగ్రి కొనుగోలుచేసే ఏర్పాటుచేయాలని, భారీవిద్యుత్ పరికరాలసంస్థ అధిక్రమణకై "అడ్మినిస్ట్రేటివ్" ఏర్పాటుచేయాలనికూడా కమిటి సిఫార్సు చేసినది.

రాష్ట్ర ప్రభుత్వ సిబ్బందికి కరవుభత్యం హెచ్చించాలని విజ్ఞప్తి

హైదరాబాదు, డిసెంబర్ 22

రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు కేంద్రంతో సమానంగా కరవుభత్యం నిజి అలవెన్సులను హెచ్చించాలని తెలంగాణా నాన్ గెజిటెడ్ సిబ్బంది కేంద్ర సంఘార్యక్షుడు శ్రీ బి. ఓదయ్య విజ్ఞప్తి చేశారు.

దక్షిణ కొరియా ప్రతినిధి వర్గం లోక్‌సభ సందర్శన

న్యూఢిల్లి, డిసెంబర్ 22 (పి.టి.ఐ)

దక్షిణ కొరియా పార్లమెంటుకి పతినిధి వర్గం నేడు లోక్‌సభను సందర్శించింది.

ప్రత్యేకసమావేశం ఈ బృందం లోక్‌సభ కార్యకర్తలను తిలకించారు. వీరిని గురించి స్పీకర్ శ్రీ జి.ఎస్. ధిల్లాన్ తెలియజేసినప్పుడు సభ్యులు హర్షధ్వానాలు చేసారు.

దక్షిణ కొరియా అధ్యక్షునికి, ప్రజలకు, ప్రభుత్వానికి సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

ఢిల్లీలో విద్యుచ్ఛక్తి కొరతవల్లనే ప్రమాదం

రాజ్యసభలో కలువుపుల ఆందోళన; లోకోసిబ్బంది సమ్మెపరిష్కారానికి విజ్ఞప్తి

న్యూఢిల్లి, డిసెంబర్ 22 (పి. టి. ఐ)

బొగ్గు కొరతవల్ల రాజధానిలో విద్యుచ్ఛక్తికి కొరత ఏర్పడి ప్రమాదం ఉన్నదని రాజ్యసభలో పలువురు సభ్యులు నేడు ఆందోళన వ్యక్తం చేశారు. పరిస్థితి తీవ్రతరమైతే లోకో సిబ్బంది సమ్మెను పరిష్కరించవలసిందని ప్రభుత్వానికి వారు విజ్ఞప్తి చేసారు.

దేశ శయస్సు దృష్ట్యా లోకో సిబ్బంది వెంటనే సమ్మె విరమించగలరని ఇరిగేషన్, విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి కె. సి. పంత్ ఆశాభావం ప్రకటించారు.

ఇంద్రప్రస్థ పవర్ స్టేషనులో విద్యుదుత్పాదనను ఇదు రోజులపాటు సరిపోయే బొగ్గునిల్వలే ఉన్నాయని, రోజుకు సుమారు 22 వేల టన్నులమేర బొగ్గు అవసరమవుతుందనీ ఆయన చెప్పారు. రాజ్‌ఘాట్ పవర్ స్టేషనులో సుమారు 6 వేల టన్నుల నిల్వఉన్నది. అది సుమారు 15 రోజులకు రావచ్చునని ఆయన చెప్పారు.

లోకో సిబ్బంది సమ్మెవల్ల రాజధానిలో విద్యుచ్ఛక్తి ఉత్పాదనకు భంగంకలగరని ఆయన ఆశాభావం వెలిబుచ్చారు.

సమ్మెవల్ల కొరత ప్రమాదంపై శ్రీ జె. పి. మాథుర్, పర్యటకులు పవన్ పెట్టిన సావధాన తీర్మానం నోటీసుకు సమాధానమిస్తూ ఆయన పై విధంగా చెప్పారు.

బొగ్గునిల్వల పట్టికలు చాలా తక్కువగా ఉన్నదనీ, కోకరు సెలరోజులకు సరిపోయే నిల్వలేనా దర్యాప్తు కేంద్రాలలో ఉండేట్లు చూడాలనే తమ సంకల్పమనీ, ప్రస్తుత నిల్వలు పెంచే దుకు సకల చర్యలూ గైకొంటున్నామనీ ఆయన చెప్పారు.

ఢిల్లీలో ఉత్పత్తి అయేదికాక బొగ్గు నుండికూడా సరఫరా అయే విద్యుచ్ఛక్తితో కలిపి వలసినది పూర్తిగా లభిస్తుందని ఆయన చెప్పారు.

బొగ్గురవాణాకు రైల్వే మంత్రిత్వశాఖ అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నదనీ, బొగ్గుకొరత కారణంగా విద్యుచ్ఛక్తికొరత ఏర్పడే పరిస్థితిరాదని హామీకూడా ఇచ్చారనీ ఆయన చెప్పారు.

రాజధానిలో విద్యుచ్ఛక్తికొరత ఇప్పటికీ తీరలేదనీ, ఇప్పుడు లోకోసిబ్బంది సమ్మెవల్ల బొగ్గు రవాణా విచ్ఛిన్నమై పరిస్థితి విషమిస్తున్నదనీ, కాబట్టి దేశ శేయస్సుం ద్రష్ట్యా రైల్వేమంత్రి ఆ సిబ్బంది సమ్మెను పరిష్కరించాలని శ్రీ మాథుర్ అన్నారు.

రైల్వేబోర్డు కర్మచారులు ప్రస్తుత ఆందోళనకు కారణమనీ, కాబట్టి సహేతుకమైన రీతిలో సమ్మె పరిష్కారానికి రైల్వేమంత్రి సత్వర చర్యలు గైకొనాలని శ్రీ నిగమ్ ఘోష్ అన్నారు.

లోకో సిబ్బంది సమ్మెవల్ల బొగ్గు గనులనుండి బొగ్గు తరలింపు జరుగకపోవడం వల్ల ఇప్పటికే ఇంధనపు కొరత ఏర్పడిందనీ, ఇదే పరిస్థితి కొనసాగితే పరిశ్రమలు మూసివేయవలసి వస్తుందనీ శ్రీ పంత్ అంగీకరించారు. అయితే సమ్మెను కారణం చూపుతూ రైల్వేబోర్డు కర్మచారులు చర్యలకు పూనుకోవడం సరికాదనీ ఆయన అభిప్రాయపడ్డారు.

కమ్యూనిస్టు, మార్క్సిస్టుపార్టీలకు అ సమ్మెను రద్దుగొలపాలనీ శ్రీ నారాయణన్ (ప్ర. కాం.) అభ్యర్థించగా శ్రీ నిరేన్ ఘోష్ ఖండించారు.

రామానుజాచార్య సన్మానానికి సన్నాహాలు

హైదరాబాద్, డిసెంబర్ 22

ఆంధ్రదేశంలో సంస్కృత భాషాభ్యుదయానికి కృషిసల్పిన సుప్రసిద్ధ సంస్కృత విద్వాంసుడు శ్రీ కొ. కం. శతకోప రామానుజాచార్యను వచ్చేనెలలో ఘనంగా సన్మానించడానికి సన్నాహాలు జరుపుతున్నట్టు సన్మాన సంఘం కార్యదర్శి శ్రీ ఆర్. శ్రీహరి ఒక ప్రకటనలో తెలియజేశారు.

సికింద్రాబాద్‌లో సంస్కృత కళాశాలను స్థాపించి, అ కళాశాలలోనే జీవిత కాలం ప్రధానాచార్యుడుగా పనిచేసిన శ్రీ రామానుజాచార్య ఇటీవలనే పరమపదించారు. ఈ సన్మాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి డాక్టర్ వి. ఆర్. శాస్త్రి అధ్యక్షతన సన్మాన సంఘం ఏర్పడినది.

రామానుజాచార్య అభిమానులు, శిష్యులు వివరాల నిమిత్తం 23/ఎల్. ఐ. సి. కాలనీ, సైదాబాద్, హైదరాబాద్-59" అడ్రసుతో సంప్రదించవలసిందిగా కోరారు.

బెల్లంపల్లిలో రాజమల్లుకు ఘనస్వాగతం

ఆదిలాబాద్, డిసెంబర్ 22

పట్టణాభివృద్ధి పథకం విజయవంతంగా అమలు కావడానికి ప్రజలు పూర్తిగా సహకరించాలని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కె. రాజమల్లు విజ్ఞప్తి చేశారు.

బెల్లంపల్లిలో ఇటీవల జరిగిన ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా విజ్ఞప్తి చేశారు.

స్వాతంత్ర్యమేనని బెల్లంపల్లికి విచ్చేసిన సందర్భంలో ప్రజలు ఘనస్వాగతమిచ్చారు శ్రీ రాజమల్లు మాట్లాడుతూ అన్ని స్థాయిలలో అవినీతి నిర్మూలనకు నూతన ప్రభుత్వం చర్యలు గైకొంటుందని అన్నారు.

ప్రజల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తారని కూడ ఆయన హామీ ఇచ్చారు.

సమాజంలో వెనుకబడిన తరగతులు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి సల్పుతుందని ఆయన అన్నారు.

సభకు జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ జి. నర్సింహారెడ్డి అధ్యక్షత వహించారు.

ఏ.బి.పి.ఆర్.ఓ లుగా జర్నలిస్టులను నియమించాలని విజ్ఞప్తి

(ఆంధ్రభూమి విలేకరి)

మహబూబ్‌నగర్, డిసెంబర్ 22

ఎ.బి.పి.ఆర్.ఓ ఉద్యోగాలలో జర్నలిస్టులను నియమించాలని మహబూబ్‌నగర్ నుండి వెలువడుతున్న "పీర్పల్" పత్రిక సంపాదకుడు శ్రీ ఎమ్.డి. కరీముద్దీన్‌ఖాన్ సమాచారశాఖ మంత్రి శ్రీ ఇ బాహీం అలీ అన్సారీకి విజ్ఞప్తి చేశారు.

శ్రీ ఇ బాహీం అలీ అన్సారీకి పత్రిక అధ్యర్థనా ఇటీవల జరిగిన సన్మానసభలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా విజ్ఞప్తి చేశారు.

జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ జి.కె. రెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

నిజామాబాద్‌లో నేడు విశ్వహిందూ పరిషత్ మహాసభ ప్రారంభం

నిజామాబాద్, డిసెంబర్ 22

నిజామాబాద్ జిల్లా విశ్వహిందూ పరిషత్ మహాసభలు రేపు స్థానిక మా జి క్లబ్‌లో జరుగుతాయి.

జిల్లాలలో సంచార వైద్య కేంద్రం ఏర్పాటుకు యోచన

ఆరోగ్యశాఖ మంత్రి రాజమల్లు ప్రకటన

ఆదిలాబాద్, డిసెంబర్ 22

ప్రతి జిల్లాలో సంచార వైద్య కేంద్రం ఏర్పాటు చేయడానికి తాను యోచిస్తున్నట్టు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కె. రాజమల్లు కడెం ఆర్కిడ్ ఆశ్రమ పాఠశాలలో జరిగిన ఒక బహిరంగ సభలో చెప్పారు.

ఈ సంచార కేంద్రాలలోని వైద్యులు గిరిజన వాసులకు సందర్శించి అక్కడికక్కడే మందులు చికిత్స చేస్తారని ఆయన అన్నారు. అలాగా అన్నీ రకాల్లోకి అంబులెన్స్ వ్యానులు సమకూర్చడానికి కూడా ఆయన తెలిపారు.

అరుగూ రాంపరకాన్ని అమలు జరపడంలో ప్రజలు సహకరించాలని మంత్రి కోరారు.

ఆందోళనవల్ల అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరగకపోవడం సరికాదని అధ్యక్షత వహించిన మాజీ మంత్రి శ్రీ పి. నరసారెడ్డి అన్నారు. పరిపాలనాంశాలలో అభివృద్ధి సాధించడానికి ప్రజల్యాసికి తోడ్పడాలని ఆయన అన్నారు.

సూచన మంత్రివర్యులు ఆదిలాబాద్ జిల్లా ప్రజలు పూర్తిగా సమకూర్చగలరని జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ జి. నర్సింహారెడ్డి హామీ ఇచ్చారు.

ఆదిలాబాద్‌లో సిమెంటు ఫ్యాక్టరీని నిర్మించడానికి ప్రభుత్వం కృషి సల్పుతుందని ఆయన అన్నారు.

సభకు జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ జి. నర్సింహారెడ్డి అధ్యక్షత వహించారు.

Printed by K. R. Pattabhiram B.A. for the Proprietors of The Deccan Chronicle Press 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor and Publisher: K. R. Nandagopal, L.M.E.E. Editor: Gora Sastri.

సినిమా డైరీ

బస-ర్	— గీత
పి లాజ	— గీత
రీగల్	— గీత
సంగం	— అభిమానవంతులు
మినర్వా	— అభిమానవంతులు
శాంతి	— గంగ మంగ
రాజ్యశ్రీ	— గంగ మంగ
దీపక్	— ఎర్రకోట పిడుగు
అంజలి	— ఎర్రకోట పిడుగు
కమల్	— ఎర్రకోట పిడుగు
పద్మశ్రీ	— కిలాడి దొంగలు
కల్పన	— కిలాడి దొంగలు
సుదర్శన్	— మాయదారి మల్లిగాడు
నాగార్	— అందాల రాముడు
బాలాజీ	— వాడిపోడు
అలంకార్	— ఇల్లాలు-ఇలాలు
వెంకటేశ్	— డాక్టర్ బాబు
దిలాన్	— బాబీ
అజంతా	— బాబీ
రామకృష్ణ70	— తిలకి ఉసవార్
రామకృష్ణ85	— దుష్మన్
అశోక్	— పెద్దపతి
అత	— సెల్వా, రుబాబా
నవరంగ్	— హీరా
వ్యాపారధేత	— హీరా
వాసు	— హీరా
రుబా	— హీరా
స్కైలాన్	— హీరా
సంగీత	— ధర్మా
రాయల్	— ధర్మా
మీనా	— ధర్మా
కృష్ణ	— ధర్మా
హ్యాలన్	— అంజలి
నటరాజ్	— ఖవారీదాదా
వి శాంతి	— ఖవారీదాదా
ఆ మహద	— ఛాన్ మియల్
మనోహర్	— ఛాన్ మియల్
రావత్	— విక్టోరియా 203
దివాలి	— గయిపాలాయి
ప్రేమా	— గోలియర్ ఆగయిప్పుడు అయింది
లిబర్టీ	— ఏ హెచ్‌పెనర్ గడ
క్రిమినల్ లాండ్	— హాల్ డ్రమండ్స్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ (ప్రాజెక్టుల విభాగం)

గోదావరి బ్యారేజీ సర్కిల్ నెం. II దారూర్‌బ్యాంప్, జగిత్యాల్, కరీంనగర్ జిల్లా, ఆంధ్ర ప్రదేశ్.

షార్టు టెండరు ప్రకటన

నెం. 7/జివిసి-III/73-74

దిగువ తెల్పిన పనులకు సరైన రిజిస్టర్డు కంట్రాక్టర్ నుండి మరియు పనులు జరుపుతున్న నుండి దిగువ సంతకం చేసినవారికి 11.1.1974 వ తేదీ మధ్యాహ్నం 12.30 గంటలవరకు సీలువేయబడిన టెండర్లు కోరబడుతున్నవి.

పని పేరు	సేల్ టాక్స్‌తోసహా దరావతు పెట్టవలసిన మొత్తం	టెండరు ఫారమ్ ఖరీదు	పూర్తి చేయుటకు అవసరమైన కాలపరిమితి
1. కి. మీ. 83.43 నుండి 86.74 వరకు (మైలు 54/0+220 నుండి 54/1+440) జి. ఎస్. కెనాలకు తవ్వకం పని కట్టలు కట్టుట మరియు కి.మీ. 88-62 (మైల్54/0+887) వద్ద సూపర్ పాసేజిని నిర్మించుట, (పని పిలుపు).	రు. 16,800/-	రు. 82.40	12 నెలలు
2. పోచంపాడు ప్రాజెక్టు జి. ఎస్. కెనాల్ 2/64 రు కి.మీ. 7.91(మైల్ 4/7+220) వద్ద అండర్ టన్నెలు నిర్మించుట	9,250/-	41.20	4 నెలలు

1. ప్రైవరులకు కాంట్రాక్టు వర్తిత ఎల్.ఎస్.

2. పెండరు డాక్యుమెంట్లకై దరఖాస్తుల వెంట దాని ఖరీదును పే ఆర్డర్ ఏకౌంట్స్ ఆఫీసరు, జగిత్యాల్ పేరిట నేడ్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు బ్రాంచి, జగిత్యాలలో చెల్లించినట్లుగా బ్యాంక్ గుర్తింపు పొందిన బ్యాంకు ద్వారా పొందిన డిమాండ్ డ్రాఫ్టు పంపిన 21-1-1974వ తేదీలోపు అందేటట్లు పంపగలరు. అలాగే డాక్యుమెంట్లు పోస్టుద్వారా అంగీకరింపబడవు. పెండరు డాక్యుమెంట్లు దరఖాస్తులను సమయానికి సరైన తరగతికి చెందిన కంట్రాక్టరు రిజిస్టరు నెంబరు ప్రూవిన్సు అందివ్వవలెను.

3. పెండరు డాక్యుమెంట్లను దిగువ సంతకం చేసినవారి కార్యాలయంలో అన్ని పనిదినాలలో చూడవచ్చును. పెండరు పిడ్యూలు 21-1-1974 వ తేదీ నుండి 8.1.1974 తేదీవరకు సరఫరా చేయబడును.

4. దరావతు మొత్తం కలిపుట, ఎరేజర్ సెక్యూరిటీ డిపాజిట్, ఇండెంట్, ఎస్ టేనిడి తగ్గింపు, మరియు బ్యాంకు గ్యారంటీ అంగీకారము వగైరా సంబంధించిన ఇతర వివరాలను ఆంధ్ర పత్రికలో ప్రచురించుట. సీలువేయబడిన టెండర్లు కార్యాలయపు నోటీసు బోర్డులో అతికించి కార్యాలయపు వేళలలో దిగువ సంతకం చేసినవారి కార్యాలయములో పనిచేయుచోటులలో పొందవచ్చును.

5. ఎక్కువ రేటుకు చూపబడిన పెండరును లేదా అన్ని పెండర్లను తిరస్కరించే హక్కు దిగువ సంతకంచేసినవారికి గలదు.

కె. ఆర్. చూడామణి,
సూపరింటెండింగ్ ఇంజినీరు, నిర్మల్.
జి. పి. సర్కిల్ నెం. III జగిత్యాల్

కార్యాలయం: జగిత్యాల్,
తేది: 19.12.73.

35సం॥ అనుభవం
నిరాటంకము మిద్దెలు బంగళాలు మొదలగు వాటులకు అసోసెస్ లేకుండా గారంటీగా బాగుచేయబడును
రాజ్ అండ్ కో అసోసియేట్స్
గొలిగూడ సినిమా థియేటర్ ఎదుట, రామ్‌గోపాల్ రోడ్, హైదరాబాద్-12 ఆంధ్ర
ఆఫీసు ఫోను: 42870 ఇంటి ఫోను: 385449

మీ రియోవనం పొందండి

ఆత్మంతాపరిశ్రమ విద్యుత్ పరికరాలతో చికిత్స చేయబడును. మీ మంచి మీ తరుకు వెంటనే పట్టాలి గాంధిగారి: రాజాగారు సంప్రదించి కొన్ని జీవితాన్ని ఆరోగ్యాన్ని పొందండి. అర్థంటు కేసు పేషెంట్లు 12 గంటల సమయం బాలురు వేళలు: ఉ 9.00 నుండి రాత్రి 8.30

రాజా డిస్పెన్సరీ
సికింద్రాబాద్ కాచిగూడ పరాతటాకిరోడ్డు
హైదరాబాద్-27 ఫోన్: 62519.
(Khan & Sons)

ప్రకటన

కంపెనీ 1956 చట్టం ప్రకారం పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ

మరియు

లాటరీ ఇంజినీరింగ్ కంపెనీ లిమిటెడ్ వివరములలోను (వాలంటరీ లిక్విడేషన్‌లో)

లిక్విడేటర్ చర్యలు వ్యవహారములను మరియు లిక్విడేషన్ స్థితిని పరిశీలించుటకు 1974 జనవరి 28వ తేదీ బుధవారం పగలు ఉదయం 11.00 గంటలకు మరియు మధ్యాహ్నం 2-00 గంటలకు పెద్దిగల రంగెసి ఖుజాదాతలు, బాధ్యతాదారు సమావేశం అఫీషియల్ లిక్విడేటరు కార్యాలయం హైకోర్టు ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్, 'గృహకల్పన' మొకరంజాహిల్రోడ్ హైదరాబాదు500001లో జరుగునని కంపెనీ. 1956 చట్టం, సెక్షన్ 608 ననుసరించి ఇదుమూలంగా ప్రకటించడమైనది.

హాజరయి ఓటు చేయుటకు అర్హతగల సభ్యుడు లేదా ఖుజాదాత పాత్రిక నిలుపుకోవచ్చు. అటి పాత్రి సభ్యుడై వుండనవసరం లేదు. పాత్రిలందరు 1974 జనవరి 21వ తేదీన వదుగగ ఉదయం 11-00గం॥లకు మరియు మధ్యాహ్నం 2-00 గంటలకు అఫీషియల్ లిక్విడేటరు సమక్షంలో హాజరు కావలెను.

తేది: 15-12-1978

(కె. ఎస్. రామచంద్రన్)
అఫీషియల్ లిక్విడేటరు
లిక్విడేటర్ ఆఫ్ లాటరీ ఇంజినీరింగ్ కంపెనీ లిమిటెడ్
(వాలంటరీ లిక్విడేషన్‌లో)
అఫీషియల్ లిక్విడేటరు కార్యాలయం
ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు
'గృహకల్ప', మొకరంజాహిల్రోడ్,
హైదరాబాదు-500001

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము అటవీశాఖ

టెండరు నోటీసు

నెం. 13191/78/6 తేది: 1.12.78

ఈ దిగువ నుంకొనబడిన పనులకు టెండరు అహ్వానించబడుతున్నవి. 7-1-1974 నాడు మధ్యాహ్నం 3 గంటలలోగా టెండరుదారు గారు మరియు వారి ప్రతినిధులు హాజరుకావలసిందిగా కోరబడుతున్నవి. పూర్తి వివరములు, స్పెసిఫికేషన్ మరియు టెండరు ఫారాలు ఈ దిగువ సంతకము చేసిన వారి వద్దనుండి అర్థించినప్పుడు పొందవచ్చును.

సం॥/
యస్.పి.డి అఫ్జల్‌హుసేన్,
డివిజనల్ అటవీశాఖాధికారి,
వాల్యూచర్, ఉమ్మడిజిల్లా.

(DIPR&T-1061)



అఖండ ఖ్యాతినార్జించిన శాస్త్రీయ జ్యోతిష్యము హస్తసాముద్రికము

శ్రీ రాజరాజేశ్వరి ఉపాసకులు జ్యోతిష విద్యాధార్య వాస్తుదీక శిరోమణి వాసు సామ్రాట్
పండిత జి.యస్.ప్రకాశానందనాథ్‌గారు
హైదరాబాద్ 13 వద్దయున్నారు సంప్రదించండి.
స్యూ తాజ్‌మహల్ లాడ్జింగ్
రూమ్ నెం. 12 శోభిదగం
ఉదయం 8 గం. నుండి 1 గం. వరకు మధ్యాహ్నం 2 గం. నుండి 8 గం. వరకు

వ్యాపార సరళి

ఉస్మాన్‌గంజ్ ధరలు

మెసర్స్: శ్రీ కె. అయ్యపకోటయ్య అండ్ కంపెనీ
22-12-1973

తంబొన్నలు	140-00	160-00
దప్పి	—	
పప్పు "	65-00	105-00
పసుపు	260-00	430-00
కందులు	140-00	150-00
ఎర్ర కందులు		
చిన్నవి	120-00	140-00
పెసలు	160-00	185